

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## పేదల సొంతింటి కలను కుప్పకూల్చిన జగన్

- నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు అనే అర్హత జగన్‌కు లేదు
- పేదలపై ప్రేమ ఉంటే వారి ఇళ్లను కూల్చుతారా?
- మంత్రి కొలుసు పార్థసారథి

6



## సీమ అభివృద్ధికి 'పూర్వోదయ' ప్రణాళిక

- ఉద్యాన పంటల సాగు, మార్కెటింగ్‌కు మౌలిక సదుపాయాల కల్పన
- రూ.40 వేల కోట్లతో రాయలసీమ రైతు అభివృద్ధికి కార్యాచరణ
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యం
- రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3

## కార్పొరేషన్‌గా ఏపీ-లింక్


- ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్
- ఐదు అంశాలను అనుసంధానించనున్న ఏపీ-లింక్
- భారీగా పెట్టుబడులు ఆకర్షించాలన్న ముఖ్యమంత్రి

2

## కొత్తగా మూడు జిల్లాలు

- త్వరలో పోలవరం, మార్కాపురం, మదనపల్లె ఏర్పాటు
- పునర్విభజనపై మంత్రుల కమిటీ సిఫార్సులకు గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రంలో 26నుంచి 29కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు
- ఇకనుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్పు
- జిల్లాల పునర్విభజన సిఫార్సులను సమీక్షించిన సీఎం
- కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు- అనంతరం నోటిఫికేషన్

2



## ప్రతి హాస్టల్‌కూ ఆర్వో ప్లాంట్

- ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్... హాస్టల్లో వాటర్ శాంపిల్స్ తీసుకోండి
- విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా కౌన్సిలింగ్ ఇప్పించాలి
- సంక్షేమ శాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం
- సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

3



## రాజకీయాల్లో.. హుందాగా ఉందాం!

- సంయమనం, గౌరవం, మర్యాద పాటిద్దాం
- సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు, దిగజారుడు పోస్టులు వద్దు
- పార్టీ శ్రేణులు, ప్రజలకు మంత్రి లోకేష్ సూచన

అమరావతి (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, బాధ్యతాయుతమైన ప్రజా జీవనంలో వ్యక్తిగత దూషణలకు స్థానం లేదని టీడీపీ శ్రేణులకు, విస్తృత జన బాహుళ్యానికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హితవు చెప్పారు. రాజకీయ వ్యక్తీకరణలో సంయమనం, గౌరవం, హుందాతనం, మర్యాద పాటించాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అవమానించేలా సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్ట్‌ను ప్రస్తావిస్తూ.. రాజకీయాల్లో వ్యక్తిత్వ హననం తగదని, ఏ చర్చలైనా, వ్యక్తీకరణలైనా హుందాగా ఉండాలని ఉద్బోధించారు.

ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. నా ప్రియమైన టీడీపీ కుటుంబానికి.. మీ భావోద్వేగాలను నేను అర్థం చేసుకోగలను. అయితే రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు ఎప్పుడూ వాంఛనీయం కాదు. మనం రాజకీయ ప్రత్యర్థులం కావచ్చు. కానీ మన బహిరంగ వ్యక్తీకరణలు గౌరవంగా, హుందాగా ఉండాలి. అలాంటి కంటెంట్‌ను సోషల్ మీడియాలో వ్యాపింపచేయకుండా నిలువరిద్దాం. సంయమనం పాటించాలని మా మద్దతుదారులతో సహా ప్రతి ఒక్కరినీ నేను అభ్యర్థిస్తున్నాను. రాజకీయ విమర్శల్లో కూడా మనం మర్యాదను కాపాడుకుందాం. ఇలాంటి విషయాలను పక్కనబెట్టి ఆంధ్రప్రదేశ్‌ను మరింత బలోపేతం చేసే నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి పెడదామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.



మంత్రి లోకేష్ ప్రస్తావించిన పోస్ట్

## నేనున్నా.. అండగా ఉంటా!

- సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 75వ రోజు ప్రజాదర్బార్
- పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు
- స్వయంగా కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్
- అందరినీ ఆదుకుంటామని భరోసా

4



## హక్కులతో పాటు బాధ్యతలూ ముఖ్యం

- నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచేందుకు కృషి
- మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది
- మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్



5

వర్షాల హెచ్చరిక నేపథ్యంలో..

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- కోసిన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- రైతులకు ఉచితంగా టార్పాలిన్ పట్టాలు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

7

## గిరిజన చిన్నారులకు సాంస్కృతిక ఉత్సవాలు

- వారిలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం
- డిసెంబరు 3,4,5 తేదీల్లో జాతీయస్థాయిలో 3 రోజుల పాటు నిర్వహణ
- 22 రాష్ట్రాల నుంచి 1644 మంది విద్యార్థులు హాజరు
- ఏర్పాట్లపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష

9



# కొత్తగా మూడు జిల్లాలు

- త్వరలో పోలవరం, మార్కాపురం, మదనపల్లె ఏర్పాటు
- పునర్విభజనపై మంత్రుల కమిటీ సిఫార్సులకు గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రంలో 26నుంచి 29కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు
- ఇకనుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్పు
- జిల్లాల పునర్విభజన సిఫార్సులను సమీక్షించిన ముఖ్యమంత్రి
- కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు - అనంతరం నోటిఫికేషన్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించారు. మార్కాపురం, మదనపల్లె జిల్లాలు, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు సీఎం నిర్ణయించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సీఎం.. మార్పు చేర్పులకు ఆమోదాన్ని తెలిపారు. ఈ నిర్ణయంతో మొత్తంగా రాష్ట్రంలో 29 జిల్లాలు ఏర్పడనున్నాయి. అలాగే కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకూ అంగీకారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## మూడు జిల్లాల భౌగోళిక స్వరూపం ఇలా

***పోలవరం జిల్లా:*** రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉంటాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. రంపచోడవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే పోలవరం జిల్లాలో 3.49 లక్షల జనాభా ఉంది.

***మార్కాపురం జిల్లా:*** యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఉండనున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో జిల్లా ఏర్పాటు కానుంది.

***మదనపల్లి జిల్లా:*** మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటుకానుంది. మదనపల్లి రెవెన్యూ డివిజన్‌లోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీ సముద్రం, బీరొంగి కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు, అలాగే పీలేరు డివిజన్‌లోని సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉండనున్నాయి. మొత్తం 11.05 లక్షల జనాభాతో కొత్త జిల్లా ఏర్పడనుంది.

## రెవెన్యూ డివిజన్లలో మార్పు చేర్పులివీ

శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లోని నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్‌లో కలిపేందుకు మంత్రుల కమిటీ చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట-యలమంచిలి నియోజకవర్గాల్లోని మండలాలతో కొత్తగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాకినాడ డివిజన్‌లోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేసేందుకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, మండలాలను రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలని నిర్ణయించారు.


పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలాన్ని ఇకనుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చనున్నారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. దీంతోపాటు అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలను కలుపుతూ కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురంలను తిరుపతి జిల్లా గూడురు డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యంను చిత్తూరు డివిజన్‌లో కలుపనున్నారు.

సదుం, సోమల, పీలేరు, గుర్రం కొండ, కలకడ, కేబీ పల్లి, కలికిరి, వాల్మీకిపురం మండలాలతో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పలమనేరు డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్ధవటంలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిరను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయనున్నారు. కదిరి డివిజన్‌లోని ఆమడగూరు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పుట్టపర్తి డివిజన్‌లో ఉన్న గోరంట్ల మండలాన్ని పెనుకొండ డివిజన్‌లో కలపనున్నారు. నంద్యాల జిల్లా డోన్ రెవన్యూ డివిజన్‌లోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల.. నంద్యాల డివిజన్‌లోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది.

## 9 జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు

మంత్రుల కమిటీ సిఫార్సులతో కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో ప్రస్తుతం ఉన్న 17 జిల్లాల్లో మార్పు చేర్పులు చోటు చేసుకున్నాయి. మిగతా 9 జిల్లాలు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. మంత్రుల కమిటీ చేసిన ఈ ప్రతిపాదనలు వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రివర్గం ఆమోదం అనంతరం కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల మార్పు చేర్పులపై అధికారిక నోటిఫికేషన విడుదల కానుంది.

# కార్పొరేషన్‌గా ఏపీ-లింక్



- ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్
- ఐదు అంశాలను అనుసంధానించనున్న ఏపీ-లింక్
- భారీగా పెట్టుబడులు ఆకర్షించాలన్న ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఎల్ఐఎన్‌సి) ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హెూల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు.. వీటిని అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంతో పాటు... లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ఏపీ లింక్ బాధ్యత తీసుకోనుంది. ఇక రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఎండీ, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సలహా కమిటీ, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లాస్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వివరాలను ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని... అలాగే క్షేత్రస్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# సీమ అభివృద్ధికి 'పూర్వోదయ' ప్రణాళిక

- ఉద్యాన పంటల సాగు, మార్కెటింగ్‌కు మౌలిక సదుపాయాల కల్పన
- రూ.40 వేల కోట్లతో రాయలసీమ రైతు అభివృద్ధికి కార్యాచరణ
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యం
- రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాల పంటలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతాయని... దీన్ని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈమేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ స్కీంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లులాంటి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈమేరకు రూ.40 వేల కోట్లతో ప్రణాళిక అమలు చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు. అలాగే ప్రపంచబ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాలపై దృష్టి సారించాలనే విషయంపై సీఎం చంద్రబాబు చర్చించారు. నీతి ఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లువంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలి. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టిపెట్టాలి. రాయలసీమలో మొత్తంగా 65 రకాల ఉద్యాన పంటలు పండుతుంటే... డిమాండ్ డ్రివెన్ హార్టికల్చర్ 18 రకాల పంటలకు మంచి డిమాండ్ ఉంది. ఈ రకాల పంటలను పండించేలా ఉద్యాన రైతులను ప్రోత్సహించాలి. అప్పుడు సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం సులువవుతుంది. దీనికోసం రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెగ్యులర్ క్రాప్స్ కంటే... భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించాలి. అప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలి. హార్టీకల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలి. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుంది. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుంది. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు... డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### అంతర్జాతీయ మార్కెట్‌కు సీమ ఉత్పత్తులు

"50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల ద్వారా పెద్దఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. 18 ముఖ్యమైన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. దుబాయ్‌లాంటి ప్రాంతాలకు ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేయగలగాలి. దుబాయ్ నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుంది. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుంది. రాయలసీమ ప్రాంతంలో ఇంకా కవర్ కాని గ్యాప్స్‌ను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయమవుతుందో అంచనా వేయండి. రాయలసీమకు మంచి రహదారులు వచ్చాయి. మారుమూల ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రహదారులు రావాల్సి ఉంది. తద్వారా మార్కెటింగ్ మెరుగుపడుతుంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నాం. ఈ మేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టబోతున్నాం. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ విషయం రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి. అరటి, చీనీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మలాంటి వివిధ ఉద్యాన పంటలపై ఫోకస్ పెట్టాలి" అని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల భూగర్భ జలాలు రాయలసీమలో మెరుగ్గా ఉన్నాయనే ప్రస్తావన వచ్చింది. హంద్రీ-నీవా సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిని సరఫరా చేస్తుండడం వల్ల సీమలో ఉద్యాన సాగు గతంతో పోల్చుకుంటే సులభతరమైందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పంటలు చక్కగా పండడంవల్ల ఓవైపు రైతులకు ఆదాయం రావడంతోపాటు... భూముల రేట్లు పెరిగాయని, దానికి తమ ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లానేప్రత్యక్ష ఉదాహరణఅని మంత్రి ప్రస్తావించారు. కార్యక్రమంలో ఆర్థిక, వ్యవసాయ, హార్టీకల్చర్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి హాస్టల్‌కూ ఆర్వో ప్లాంట్

- ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్... హాస్టల్లో వాటర్ శాంపిల్స్ తీసుకోండి
- విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యం పెరిగేలా కౌన్సిలింగ్ ఇప్పించాలి
- సంక్షేమ శాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లల్లో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ తమ విధి నిర్వహణలో భాగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు... రెసిడెన్షియల్ స్కూళ్లల్లోని నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... "సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధ్యం నూటికి నూరుశాతం నిర్వహించాలి. ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదు. ఇటీవల కాలంలో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే... ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదు. నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ.40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంవల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షలమంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కలిగించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు... పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి.

### ప్రతివారం ఆర్వో ప్లాంట్ల ఆడిటింగ్

"సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థుల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే... వాటి మూలాలను విశ్లేషించి, తదనుగుణంగా వైద్యం అందేలా చూడాలి.

ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్ల విద్యార్థులకు మగ కౌన్సిలర్లు, బాలికల హాస్టళ్లలోని విద్యార్థినులకు మహిళా కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ఆత్మస్థయిర్యంతో నిలబడగలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. హస్టళ్లల్లో నీటి సరఫరా విషయంలో పంచాయతీరాజ్, హెల్త్, మున్సిపల్ శాఖలు, సంక్షేమ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. అన్ని హాస్టళ్లల్లో వాటర్ శాంపిల్స్ తీసుకోండి. ఎనిమియా, సికెల్ సెల్ వ్యాధులపై అవగాహన కల్పించే బాధ్యతను అధికారులపైనే ఉంది" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పంచాయతీ రాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నేనున్నా.. అండగా ఉంటా!

- సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 75వ రోజు ప్రజాదర్బార్
- పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు
- స్వయంగా కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్
- అందరినీ ఆదుకుంటామని భరోసా



అమరావతి (చైతన్యరథం): ఇబ్బందులు పరిష్కరించి అండగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై తరలి వచ్చిన ప్రజలకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ మంగళవారం 75వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను కలిసి స్వయంగా సమస్యలు విన్నవించేందుకు ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యల త్వరితగతిన పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## ఇంటిని కూల్చారు, న్యాయం చేయండి

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తనపై అక్రమకేసులు బనాయించి కుటుంబాన్ని క్షోభకు గురిచేశారని, విచారించి కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవడంతోపాటు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన జరుగుళ్ల గురుమూర్తి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

పీజీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని కర్నూలు జిల్లా శిరివెళ్ల మండలం గోవిందపల్లెకు చెందిన పగిడి వెంకటలక్ష్మి కోరారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 70 మంది కలిసి పొదుపు చేసిన రూ.7.55 కోట్ల నగదును సీఈవో దుర్వినియోగం చేశారని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు విన్నవించారు.

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం పెద్దవడ్లపూడిలో తమ 0.39 ఎకరాల వ్యవసాయ భూమిని వెబ్ ల్యాండ్‌లో నమోదుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన కుర్రా వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో రిటైర్డ్ పార్ట్ టైం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.4వేలపెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలని ఏపీ రిటైర్డ్ పార్ట్ టైం వీఏవో, పీటీఏ, వీఆర్వోస్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడి వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన వి.నాగభూషణం కోరారు.

దివ్యాంగురాలినైన తాను జీవనోపాధి కోసం ఓ ప్రైవేటు పాఠశాలలలో టీచర్‌గా పనిచేస్తున్నానని, దైనందిన జీవితం కోసం ట్రై స్కూటీ అందజేసి ఆదుకోవాలని పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన షేక్ సుభాన్ బీ విజ్ఞప్తి చేశారు.

పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న తనకు రూ.15వేల పెన్షన్ అందించి అండగా నిలవాలని అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన వై.మహాలక్ష్మి విన్నవించారు.

ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.





















# హక్కులతో పాటు బాధ్యతలూ ముఖ్యం

- నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచేందుకు కృషి
- మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది
- మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి మాట్లాడతారు.. కానీ బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడరు.. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 26న జరిగే స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థిని కూర్మాల శ్రీకనకపుట్లమ్మను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసానికి మంగళవారం సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. మంగళగిరి బీఆర్ నగర్ లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైంది.

### నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సీఎం చంద్రబాబుతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నాం. నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ కూడా యువశక్తి గురించి మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. అమ్మకు చెప్పకూడని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సోమవారం జరిగిన విలువల విద్యాసదస్సు కార్యక్రమంలో ఉద్బోధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా మారాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. మిమ్మల్ని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని మంత్రి అన్నారు. బుధవారం జరిగే మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తున్నారా అంటూ విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మను ఉద్దేశించి మంత్రి చమత్కరించారు. ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరవుతున్నారని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికకావడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని విద్యార్థిని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో భోజనం బాగుంటోందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.





### మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది

ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటీపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిందని, తనకు రూ.6వేల పెన్షన్ వస్తోందని విద్యార్థిని తండ్రి రాము తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని, మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్‌ను కలవడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

- సీఎం చంద్రబాబుకు ఎంపీ కేశినేని శివనాథ్ వినతి
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ నియోజక వర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు కోసం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిశారు. ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ కూడా సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజక వర్గంలోని మున్నేరు పాత ఆనకట్ట వద్ద తాత్కలికంగా రింగ్ బండ్ల ఏర్పాటుకు రూ.71.45 లక్షలు, నందిగామ నియోజక వర్గంలో కంచెల ఎత్తిపోతల పథకం అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు , తిరువూరు నియోజక వర్గం వినగడప వద్ద వున్న కట్లేరు బ్రిడ్జ్ నిర్మాణం నిమిత్తం రూ.30కోట్లు మంజూరు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబును ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

## ఏపీలో ఎంఎస్ఎంఈలకు జర్మనీ సహకారం

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించేందుకు చర్యలు చేపడుతోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం చెన్నైలోని హిల్టన్ హోటల్లో జరిగిన ఇండో - జర్మన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 59వ వార్షిక ప్రాంతీయ సమావేశానికి, ఏపీ తరుపున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండో-జర్మన్ సహకారాన్ని బలోపేతం చేసే ఒప్పందంపై ఇరుపక్షాల అధికారులు సంతకం చేశారు. సుమారు 200 మంది జర్మన్ కంపెనీల సీఈవోలు, సీఎఫ్వోలు, తదితర ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏపీలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అన్ని అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రెడీ టు ఇన్‌స్టాల్ పద్ధతిలో పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం స్వాగతం పలుకుతోందన్నారు.

రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ఎంఎస్ఎంఈలకు సంబంధించి శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఎగుమతులపై అవగాహన, ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా వాడుకలో ఉన్న వస్తువుల తయారీ, అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఎంఎస్ఎంఈ పార్క్ లలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కల్పన సహా పలు అంశాలపై జర్మనీ సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది.




# పేదల సొంతింటి కలను కుప్పకూల్చిన జగన్

## నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు అనే అర్హత జగన్‌కు లేదు

## పేదలపై ప్రేమ ఉంటే వారి ఇళ్లను కూల్చుతారా?

పేదవారిగా పుట్టిన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు అనేది ఒక పెద్ద కల. పేదవారిని సొంత ఇంటికి దగ్గర చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. ఏ ప్రభుత్వం అయినా పేదవారికి కూడు, గూడు, గుడ్డ, కనీస వసతులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను విస్మరించకూడదు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. ఒక్క ఛాన్స్ ఇస్తే మీ జీవితాలు మార్చేస్తానని బీరాలు పలికారు. జగన్మోహన్‌రెడ్డిని నమ్మిన ప్రజలు 2019 సార్వత్రిక ఎన్నికల్లో 151 స్థానాలు ఇచ్చి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టారు. తాము కన్న కలలను నిజం చేస్తాడేమో అని ఎంతో ఆశలతో ఎదురుచూశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఏపీకి 2019-2024 మధ్యకాలంలో 20.15లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి కేంద్రం తన వాటాగా రూ.1.50లక్షలు మంజూరు చేసింది. ఏపీలోని జగన్ సర్కార్ రాష్ట్ర వాటాగా మరో లక్ష రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.30వేలు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. రూ.1.80లక్షలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రకటనలతో ప్రచారం ఊదరకొట్టింది. చాలీచాలని నిధులతో ఇళ్ల నిర్మాణం చేయాలా? వద్దా? అనే అనుమానంలోకి పేదవారిని నెట్టేసింది.

### 4.73లక్షల ఇళ్లను రద్దుచేసిన జగన్ పేదల పక్షపాతి ఎలా అవుతారు?

జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు మాట్లాడినా... నేను పేదల పక్షపాతిని అని మాట్లాడతారు. నిజంగా జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అయితే పేదవారి ఇళ్లను ఎందుకు కూల్చుతారు? అనేది బిలియన్ డాలర్ల ప్రశ్న. ఏ ప్రభుత్వంలో అయినా ఇళ్లను మంజూరు చేసేది పేద, బడుగు, బలహీనవర్గాలకే. దీనిలో భాగంగానే 2014-2019 మధ్య కాలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా మంజూరై, మరికొన్ని రోజుల్లో పేదవారు తమ సొంతింటి కలను నిజం చేసుకోవాలని ఎన్నో కలలు కన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిందనే ఒకే ఒక్క రాజకీయ విద్వేషంతో 4.73లక్షల ఇళ్లను జగన్మోహన్ రెడ్డి అత్యంత కర్కశంగా రద్దు చేశారు. 4.73లక్షల కుటుంబాల సొంతింటి కలలను కుప్పకూల్చి వారితో కంటితడి పెట్టించారు. పేదవారిపై జగన్ దుర్మార్గం అక్కడితో ఆగకుండా 2014-19 మధ్యకాలంలో మంజూరై, నిర్మాణ దశలో ఉన్న 2.73లక్షల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన రూ.920కోట్ల బిల్లులను నిలిపేసి.... రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేదవారికి తీరని ద్రోహం చేశారు. వారిని ఆర్థికంగా కృంగదీసి వెన్ను విరిచారు.

### కేంద్రం 20.15లక్షల ఇళ్లు ఇస్తే... ఐదేళ్లలో 6.13లక్షల ఇళ్లే పూర్తిచేయడం ఏంటి?



కేంద్ర ప్రభుత్వం 2019-24 మధ్య కాలంలో ఏపీకి పేదవారి కోసం 20.15లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఈ ఇళ్లను పేదవారికి ఇవ్వాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డిది. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. తన ఐదేళ్ల పాలనలో కేవలం 6.13లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన ఇళ్లను గాలికొదిలేసి పేదవారిని ఏదో ఉద్ధరించేసినట్లు ఊకదంపుడు ప్రసంగాలతో పేదవారి కళ్లు కప్పాలని ప్రయత్నం చేశారు. కానీ ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డుల పరంగా పేదవారికి జగన్మోహన్ రెడ్డి ఏవిధంగా మోసం చేశాడో స్పష్టంగా చెబుతున్నాయి. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఇళ్ల కోసం పేదవారు చేసుకున్న దరఖాస్తులు మొత్తం 24,20,983. జగన్ ప్రభుత్వం ఆమోదం తెలిపిన దరఖాస్తులు మొత్తం 18,61,722. రాజకీయ కక్షలు, అసంబద్ధమైన కారణాలతో పేదవారు సొంతింటి కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిలో తిరస్కరించిన దరఖాస్తులు 5,59,261. జగన్ ప్రభుత్వం మంజూరు చేసిన 18.61లక్షల ఇళ్లలో ఐదేళ్లలో పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తిచేసిన ఇళ్లు కేవలం 6,70,636. రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభుత్వం పేదవారికి సంబంధించిన 11,91,082 ఇళ్లను పూర్తిచేయకుండా వదిలేసింది. వీటిలో సగం నిర్మాణమై ఉన్న ఇళ్లు 8,87,761. అసలు జగన్ ప్రభుత్వం ఇచ్చే రూ.30వేలతో తమకు ఒరిగేది ఏమీ లేదని... కేంద్రం ఇచ్చే రూ.1.50లక్షలతో ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదని ఇంటి నిర్మాణం మొదలుపెట్టని ఇళ్లు సంఖ్య 3,03,321. దీనిని బట్టి జగన్మోహన్ రెడ్డి పేదవారికి తన ఐదేళ్ల పాలనలో సొంతిల్లు కల్పించడంలో చేసింది మోసం, దగా, దుర్మార్గం, ద్రోహం తప్ప మరొకటి ఏమీ లేదు.

### 47,850 పేద కుటుంబాలను మోసం చేసిన వైసీపీ రాబందులు:


కేంద్ర ప్రభుత్వం పేదవారి కోసం ఇచ్చిన ఇళ్లను ప్రభుత్వ బడ్జెట్లో తామే నిర్మించి ఇస్తామనే విధానంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తనకు సంబంధించిన రాక్రీట్ అనే సంస్థ ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నాడు. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 47,850 ఇళ్లను తాను రాక్రీట్ సంస్థ ద్వారి నిర్మించి ఇస్తానని చెప్పి, లబ్ధిదారుల వద్ద ఒప్పందం కుదుర్చుకున్నాడు. విజయనగరం జిల్లాలో 6,044, విశాఖ జిల్లాలో 11,193, పశ్చిమగోదావరి జిల్లాలో 6,558, కృష్ణాజిల్లాలో 3,054, గుంటూరుజిల్లాలో 5,418, వైఎస్ఆర్ కడపలో 4,912, అనంతపురం జిల్లాలో 7,616, శ్రీ సత్యసాయిజిల్లాలో 3,055 ఇళ్లను రాక్రీట్ సంస్థ నిర్మించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. కానీ రాక్రీట్ సంస్థ 2,011 ఇళ్లను మాత్రమే పూర్తిచేసి మిగిలిన లబ్ధిదారులకు ద్రోహం చేసింది. వివిధ స్టేజీల్లో పనులను పెండింగ్ పెట్టి లబ్ధిదారులను మోసం చేసింది.

### పేదవారి ఇళ్ల పేరుతో రాక్రీట్ సంస్థ రూ.80.53కోట్ల దోపిడీ

వైసీపీ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి చెందిన రాక్రీట్ సంస్థ ఒప్పందం చేసుకున్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం వద్ద బిల్లులు సుమారు రూ.80,53,76,318 దుర్వినియోగం చేసిందని ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజిలెన్స్ విచారణ చేపడితో రాక్రీట్ సంస్థకు అనుకూలంగా 214మంది అధికారులు అవినీతికి సంబంధించిన విషయాల్లో తలదూర్చారని, పేదవారి ఇళ్ల పేరుతో రాక్రీట్ సంస్థ దోపిడీకి సహకరించారని తేలింది. జిల్లాల వారీగా రాక్రీట్ దోపిడీ వివరాలను పరిశీలిస్తే.... విజయనగరం జిల్లాలో రూ.6.77కోట్లు, విశాఖ జిల్లాలో రూ.22.77కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.13.70కోట్లు, కృష్ణా జిల్లాలో రూ.4.72కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.2.24కోట్లు, వైఎస్ఆర్ కడప జిల్లాలో రూ.6.05కోట్లు, అనంతపురం జిల్లాలో రూ.24.25కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో కనీసం ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదు.

పేదవారిని నిట్ట నిలువునా దోచుకున్న వైసీపీ నేతలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. పేదవారికి సొంతింటి కలను నెరవేర్చలేకపోయిన చేతకాని దద్దమ్మ పాలన జగన్మోహన్ రెడ్డిది. తన ఐదేళ్ల పాలనలో పేదవారిని ఎలా మోసం చేయాలి? ఏ స్కీం పేరుతో ఏ స్కాం చేయవచ్చు? పేదవారికి చెందాల్సిన డబ్బును ఎలా దోచుకోవాలి? వ్యవస్థలను, అధికారులను అడ్డుపెట్టి దోపిడీలు ఎలా చేయాలి? అని ఆలోచించిన జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ నేతలు నేడు అధికారం కోల్పోయే సరికి పేదవారు గుర్తుకురావడం పూర్తిగా హాస్యాస్పదమే. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు పేదవారిపై ఏమాత్రం ప్రేమ, అభిమానం ఉన్నా..... తమ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఇళ్ల విషయంలో ఇంత దోపిడీ చేసేవారు కాదు. పేదలపై ఇలా కక్షసాధింపు చర్యలకు పాల్పడేవారు కాదు.

*(కూటమి పాలనలో పేదవారి గృహనిర్మాణాలు ఎలా చేస్తున్నామో ఆ వివరాలు తరువాతి వ్యాసంలో.....)*



- కొలుసు పార్థసారథి,
రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి

## వర్షాల హెచ్చరిక నేపథ్యంలో..

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- కోసిన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- రైతులకు ఉచితంగా టార్పాలిన్ పట్టాలు అందిస్తున్నాం
- అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు జాగ్రత్తలు చెప్పాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ వాయుగుండంగా బలపడిందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగళాఖాతంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా రానున్న 48 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారి దాని ప్రభావం పెరిగే అవకాశం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని నిర్దేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి టార్పాలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంతో పాటు ఉత్తర కోస్తా వరకు అంతటా ఈ ప్రభావం ఉంటుందని ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు గమనించి రైతులు సమాచారం అందివ్వాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలని సూచించారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వేళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాని సూచించారని, వీటిని పాటించాలని చెప్పారు. అదేవిధంగా విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

**29 నుంచి వర్షాలు**

మలక్కా జలసంధి ప్రాంతంలో, దక్షిణ అండమాన్ సమీపంలో బంగాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. నెమ్మదిగా కదులుతూ మరో 48 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వాయుగుండం జార్జిటౌన్ (మలేసియా)కి పశ్చిమాన 70 కి.మీ, కుటామక్మూర్ (ఇండోనేసియా)కు తూర్పున 290 కి.మీ, నాన్‌కౌరి (నికోబార్ దీవులు)కు తూర్పుఆగ్నేయంగా 740కి.మీ, కార్ నికోబార్ (నికోబార్ దీవులు)కి తూర్పు ఆగ్నేయంగా 870 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.

మరోవైపు నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు తెలిపింది. ఇది రాబోయే 24 గంటల్లో ఉత్తర వాయవ్య దిశగా పయనించి వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మరోవైపు గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల ప్రతిస్పందన నిర్వహణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారంతా వెంటనే తిరిగిరావాలని సూచించింది.

# ఉత్తరాంధ్ర పారిశ్రామికీకరణలో గిరిజనులకు పెద్దపీట

- మెరుగైన సేవలు, ఉపాధి అవకాశాలే లక్ష్యం
- గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు దోచుకుతిన్నారు
- గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్‌కుమార్



విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర పారిశ్రామికీకరణలో గిరిజనులకు పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యమని గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఒకప్పుడు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పొట్ట కూడు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. గత వైసీపీ హయాంలో ఈ వలసలు మరీ ఎక్కువగా ఉండేవి. ఉపాధి కోసం ఇతర ప్రాంతా లకు వెళ్లి వచ్చే లోపు వాళ్ల భూములు కబ్జాకు గురై ఉండేవి. ఖాళీ భూమి ఎక్కడ కనిపిస్తే చాలు రాబందులు వలె వైసీపీ నేతలు వాలిపోయేవారు. నీకిది నాకిది అంటూ వైసీపీ నేతలు పంచుకునే వారు. ఐదేళ్లు ఉత్తరాంధ్రను దోచుకుతిన్నారు. అభివృద్ధి అనే పట్టికలో ఉత్తరాంధ్రను లేకుండా చేశారు. కానీ నేడు ఉత్తరాంధ్రను అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యే కంగా గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వసతులను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పెట్టుబడుల వికేం ద్రీకరణలో భాగంగా గిరిజన ప్రాంతాలకు ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా గిరిజన యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం సాధ్యమవుతుంది.

ఈ విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఈ కూటమి ప్రభుత్వం, ఐటీడీఏ, ఈడీబీ, పరిశ్రమల శాఖలు ఉత్తరాంధ్ర, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తుంది. ముఖ్యంగా ప్రపంచ దిగ్గజాలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, మిట్టల్, ఎన్టిపీసీ గ్రీన్ వంటివి ప్రముఖ కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో ఉత్తరాంధ్రను ముందు వరుసలో నిలబెట్టారు. ప్రత్యేకంగా నవయుగ ఇంజినీరింగ్, ఎంఐసీఈ, సన్ విక్, చింతా గ్రీన్, ఇటెర్నల్ గోల్డెన్ మీడోస్ వంటి కంపెనీలను మన్యం, అల్లూరి జిల్లాలకు తీసుకొచ్చి గిరిజన ప్రాంతాల అభివృ ద్ధికి పునాదులు వేశారు. పర్యావరణానికి ఏ హాని కలగకుండా ఉండే దృష్టితో గిరిజన ప్రాంతాల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబ డులు ఆకర్షించడం కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ అభివృద్ధని సహించలేని కొన్ని ఆకార్షకాలు గిరిజన ప్రాంతాలకు వస్తున్న పరిశ్రమలపై విషం చిమ్ముతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునేందుకు పావులు కదుపుతున్నా రు. ఎన్ని కుట్రలు చేసినా ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి మార్గంలో ఒక కొత్త దశలోకి అడుగుపెట్టాయి. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక వనరులు, సామర్థ్యాలు వినియోగించబడుతున్నాయి. మెరుగైన సేవలు, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ప్రగతి పథంలో గిరిజన ప్రాంతాలు దూసుకుపోతున్నాయని స్పష్టం చేశారు.

# ప్రజల కోసం తపించే నాయకుడు సోమిరెడ్డి

- ఏదేని పని అనుకుంటే సాధించే వరకూ నిద్రపోరు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- మనుబోలు పీహెచ్‌సీ భవనం ప్రారంభోత్సవం



నెల్లూరు(చైతన్యరథం): సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి సత్యకుమార్ మాట్లా డుతూ మంత్రిగా రెండోసారి సర్వే పల్లి నియోజకవర్గంలో పర్యటిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నా రు. పొదలకూరు ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగప డుతున్న డయాలసిస్ సెంటర్ కేటాయించే వరకు సోమిరెడ్డి ఒప్పు కోలేదు. ఏదైనా ఒక పని చేపడితే అది కార్యరూపం దాల్చేంత వరకు సోమిరెడ్డి నిద్రపోరు. ప్రభుత్వం 5పడకలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే..అక్కడితో ఊరుకోకుండా సీఎస్ఆర్ నిధులతో మరో 3బెడ్లు అందుబాటు లోకి తెచ్చారు. ప్రజల కోసం పనిచేయడంలో పెద్దాయన వెంకయ్యనాయుడు, సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి లాంటి నాయకులు ఆదర్శప్రాయులు. ప్రభుత్వ నిధులు సాధించుకోవ డంతో పాటు తన అనుభవాన్ని ఉపయో గించుకుని సీఎస్ఆర్ నిధులు కూడా తెచ్చుకుంటున్నారు. వైసీపీ ప్రభు త్వంలో పదేపదే జీఓలు జారీ చేయడం తప్ప పనులు ముందుకు జరగలేదు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వైసీపీ సర్కారు వాటిని దారిమళ్లించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యానికి అడుగడుగునా తూట్లు పొడిచింది. భూ సేకరణ జరగకుండా.. నిధులు మంజూరు చేయకుండానే జీఓలు జారీ చేసేశారు. ప్యాలెస్‌లో కూర్చుని బటన్లు నొక్కుతూ ప్రజలను మభ్యపెట్టే మాటలకే అప్పటి సీఎం పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు ఉండవు. సర్వేపల్లి నియోజక వర్గంలోని 35 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి రూ.13.75 కోట్లు మంజూరు చేశాం. ముత్తుకూరులో రూ.1.95 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించేందుకు చర్యలు చేప ట్టాం. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**సర్వేపల్లి ప్రజలకు అందుబాటులో వైద్య సౌకర్యాలు**

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశాం. ముత్తు కూరు మండలం బ్రహ్మదేవంలో ఎస్ఈఐఎల్ కంపెనీ సహకా రంతో 1.87 ఎకరాల భూమిలో రూ.20 కోట్లతో త్వరలోనే ఆస్ప త్రి నిర్మాణం జరగనుంది. సీఎస్ఆర్ నిధులతో ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పన జరగనుంది. రూ.1.93 కోట్లతో SEIL కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలు అందిస్తోంది. కొన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి రాగా మరికొన్ని రావాల్సి ఉంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ముత్తుకూరు ప్రాంతంలో వేలాదిగా కార్మికులు వస్తున్నారు. అలాం టి ప్రాంతంలో ఆ కంపెనీ నిర్మించనున్న ఆస్పత్రి ఎంతో ఉపయోగ కరంగా మారుతుంది. వైద్యపరీక్షలతో పాటు సేవలు కూడా ఉచితంగా అందనున్నాయి. మంత్రి సత్యకుమార్‌తో మాకు అనేక ఏళ్ల అనుబంధం ఉంది. కోరిన వెంటనే పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయించారు. ఐదు మండలాల ప్రజలు డయాలసిస్ సెంటర్ సేవలను సద్విని యోగం చేసుకుంటున్నారు. మనుబోలులో ఈ రోజు ప్రారంభించి న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 2020లో మంజూరైంది. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు అప్పటి ప్రభుత్వం ఒక్క రూపాయి చెల్లించలేదు. తమ సూచనల మేరకు భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అప్పగించిన కాంట్రాక్టర్‌కు బిల్లులు వచ్చేలా చూస్తామని తెలిపారు.

## గ్రామ సచివాలయాల నిర్మాణం,

# ఉద్యోగుల పదోన్నతులపై అధ్యయనం

- మార్చి నాటికి నివేదిక రూపొందించాలి
- మంత్రుల బృందం, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): గ్రామ సచివాలయాల పని తీరు, ఆ వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రామ స్థాయిలో వివిధ శాఖల నిర్మాణం, సచివాలయం ఉద్యోగులను ఆయా శాఖలకు ఎలా అనుసంధానించాలి అనే అంశంపైనా కూలంకషంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మంత్రుల బృందంతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఉప పవన్ కళ్యాణ్ చర్చించారు. మంత్రుల బృందంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి పదోన్నతుల కల్పన, ఇతర శాఖల్లో అనుసంధానించడానికి ఉన్న అవకాశాలపై మంత్రుల బృందం, ఆయా శాఖల ఉన్నతాధికారులతో పవన్ చర్చించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినప్పటికీ సచివాలయ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకుండా ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ మొత్తం ప్రక్రియపై వచ్చే మార్చి నాటికి పూర్తి అధ్యయనం చేసి ఒక నివేదిక ఇవ్వాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైన పక్షంలో ప్రతి నెలా ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి లోటుపాట్లపై చర్చిద్దామని చెప్పారు. ఈ సమావేశంలో జి.ఎస్.డబ్ల్యూ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, హెూమ్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వరకూ ఆప్కోలో డిస్కౌంట్ అమ్మకాలు

- 40 శాతం రాయితీతో చేనేత అమ్మకాలు
- డిస్కౌంట్‌తో రోజుకు రూ.3 లక్షల నుంచి రూ.9 లక్షలకు పెరిగిన అమ్మకాలు
- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత బజార్లు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు ఆప్కో మరోసారి శుభవార్త తెలిపింది. వినియోగదారుల నుంచి వస్తున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని వచ్చే సంక్రాంతి వరకూ ఆప్కో షో రూమ్ ల ద్వారా 40 శాతం డిస్కౌంట్‌కు చేనేత వస్త్రాలు విక్రయించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మారుతున్న అభిరుచుల దృష్ట్యా ప్రజల్లోనూ చేనేత వస్త్రాల వినియోగంపై మక్కువ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్‌ల్లో చేనేత వస్త్రాలను 40 శాతం డిస్కౌంట్ పై విక్రయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో డిస్కౌంట్ అమ్మకాలు వచ్చే సంక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిస్కౌంట్‌లో అమ్మకాలతో అటు ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుతోందన్నారు. అదే సమయంలో చేనేత వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తోందని తెలిపారు.

**రూ.9 లక్షలకు పెరిగిన అమ్మకాలు**

40 శాతం డిస్కౌంట్ కు ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను విక్రయించడం వల్ల అమ్మకాలు సైతం పెరిగినట్లు మంత్రి సవిత వెల్లడించారు. డిస్కౌంట్ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షో రూమ్ ల ద్వారా రోజుకు సరాసరి రూ.3 లక్షల చొప్పున విక్రయాలు



జరిగేవన్నారు. 40 శాతం డిస్కౌంట్ తో అమ్మకాలు ప్రారంభించిన తరవాత రోజువారీ అమ్మకాలు రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. డిస్కౌంట్ విక్రయాలతో పాటు చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నా రు. ప్రస్తుత ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని చిన్నారులతో పాటు ఆయా వయస్సుల వారికి అవసరమైన రెడీ మేడ్ చేనేత వస్త్రాలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తున్నామ న్నారు. దీంతో చేనేత వస్త్రాల కొనుగోలు పెరిగినట్లు మంత్రి సవిత తెలిపారు.

**రాష్ట్ర వ్యాప్తంగా చేనేత బజార్లు**

చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలో విశాఖ, కర్నూలు, కడప వంటి నగరాలతో పాటు ఇతర జిల్లా కేంద్రాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రానికి సహకరించండి

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి టీజీ భరత్ వినతి
- పలు ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి



ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని మంగళవారం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి, రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## అంధ మహిళా క్రికెటర్ కరుణకుమారికి రూ.5 లక్షల ప్రోత్సాహం

- కిషోర్ గ్రానైట్స్ అధినేత గొట్టిపాటి హర్ష ఔదార్యం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు

అమరావతి (చైతన్యరథం): అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల రెసిడెన్షియల్ విద్యార్థిని పంగి కరుణ కుమారికి కిషోర్ గ్రానైట్స్ అధినేత గొట్టిపాటి హర్ష రూ.5 లక్షల ప్రోత్సాహం ప్రకటించినట్టు రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభకు ప్రోత్సాహంగా గొట్టిపాటి హర్ష రూ. 5 లక్షల ప్రోత్సాహం ప్రకటించినట్టు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, గొట్టిపాటి హర్షకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



రాజోలు (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహెూత్సవానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు.ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# బంగారు రుణాల మాఫీకి చర్యలు

**- ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు**
**- మంత్రి మండిపల్లి చేతులమీదుగా చెక్కులు**

రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులకు ఇచ్చిన హామీలు నెరవేరాయి. ఈనెల 12న ముఖ్య మంత్రి అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడి గ్రామానికి విచ్చేసిన విషయం తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా మాలేపాటి హేమలత, మాలేపాటి ఈశ్వర, ముంతాజ్ బేగంలకు వారి బంగారు రుణాలను మాఫీ చేసే విధంగా చర్యలు చేపడతా నని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్‌ను చర్యలు చేపట్టాలని ఆదేశించగా వెంటనే స్పందించి వారి ముగ్గురి రుణాలు మొత్తం 6.70 లక్షలు డీఎంఎఫ్ సీఎస్ఆర్ ఫండ్ నుంచి లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. మాలేపాటి హేమలతకు రూ.75,000 బంగారు రుణమాఫీ, మాలేపాటి ఈశ్వరకు రూ. 1,26,000 రుణమాఫీ, ముంతాజ్ బేగంకు రూ.4,69,000 రుణమాఫీ చేస్తూ నగదు చెక్కులను సంబంధిత బ్యాంకు వారికి అందే విధంగా చర్యలు చేపట్టారు. మంత్రి మండపల్లి రాంప్రసా ద్‌రెడ్డి మంగళ వారం ఉదయం ఈ చెక్కులను



లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా రుణమాఫీ పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ తమ బంగారు రుణాలను రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేసిన మేలు ఎప్పటికీ మర్చిపో మని జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

**కమిటీలతో ప్రమాణస్వీకారం**

పట్టణంలోని ఎంఎన్‌ఎం ఫంక్షన్ హాలులో మంగళవారం మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకా రోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకు లు వెంగళరావు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో ఇటీవల కాలంలో మృతిచెందిన నాయకులు, కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. రాయ చోటి నియోజవర్గంలోని ఆరు మండలాలలో పదవులు చేపట్టిన వారి చేత, మండల, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. తెలుగుదేశం పార్టీకి బలం.. బలగం కార్యకర్తలే. యువత పార్టీకి మూలస్తంభం. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతిఒక్కరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సముచిత స్థానం కల్పిస్తారని మంత్రి తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలో నా విజయానికి వెంట నడిచిన ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త, యువత, మహి ళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీలో గిరిజన చిన్నారులకు సాంస్కృతిక ఉత్సవాలు

**- వారిలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం**
**- జాతీయస్థాయిలో 3 రోజుల పాటు నిర్వహణ**
**- డిసెంబరు 3,4,5 తేదీల్లో నిర్వహణకు సమాయత్తం**
**- ఏర్పాట్లపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష**
**- 22 రాష్ట్రాల నుంచి 1644 మంది విద్యార్థులు హాజరు**
**- వసతి ఏర్పాట్లు, నిర్వాహక కమిటీల నియామకం**

అమరావతి(చైతన్యరథం): ఏలకవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠ శాలల ఆధ్వర్యంలో సాంస్కృతిక, సాహిత్య ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేం దుకు గిరిజన సంక్షేమ శాఖ సన్నద్ధమైంది. గిరిజన విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో జాతీయ సమైక్యతను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 3,4,5 తేదీల్లో నిర్వహించడానికి సమాయత్తమవు తోంది. రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలోని కేఎల్ యూనివ ర్శిటీలో ఈ ఉత్సవాలు నిర్వహించడానికి ఆమోదించడం జరిగింది. ఉద్భవ్ -2025 పేరుతో నిర్వహించనున్న ఈ సాంస్కృతిక, సాహిత్య ఉత్సవాలలో ప్రతిభ చాటేందుకు 22 రాష్ట్రాలకు చెందిన 405 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 1644 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. విద్యార్థులతో పాటు ఆయా రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు,



సంరక్షకు లు, కంటింజెంట్ మేనేజర్స్ మరో 278 మంది హాజరవు తున్నారు. దేశంలోని సాంస్కృతిక, కళా వైవిధ్యం, గిరిజనుల జీవిత ముఖచిత్రాలను ప్రతిబింబించే సంగీతం, సాహిత్యం, నృత్యం, థియేటర్ ఆర్ట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయనుంది. పోటీల నిర్వహణ, పర్యవేక్షణ, ఆహ్వాన, ఆతిథ్య, పురస్కార ప్రదానం, సాంస్కృతిక, ప్రోటోకాల్, నమోదు, రవాణా, ప్రచార బాధ్యతల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు వెలగపూడి సచివాలయంలో మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సన్నాహక వివరాలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి సదాభార్గవి, గురుకులం కార్యదర్శి ఎం. గౌతమి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీలో తొలి సారిగా గిరిజన చిన్నారులకు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహి స్తుండటంతో ఎంతో సంతోషంగా ఉందని.. దేశవ్యాప్తంగా ఉన్న 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటుండగా.. రాష్ట్రం నుంచి 28 పాఠశాలల నుంచి 110 మంది గిరిజన చిన్నారులు ప్రతిభ చూపేందుకు సిద్ధమైనట్లు వెల్లడించారు. ఉద్భవ్-2025లో పాల్గొనేందుకు వచ్చే వారికి సదుపాయాల్లో లోటుపాట్లు తలెత్తకుండా రవాణా, వసతి, భోజన ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను ఆదేశించారు. గిరిజన చిన్నారుల సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో నెలకొన్న భయం, బిడియం పోగొట్టి ప్రతిభను చాటే ఓ మంచి వేదికను కల్పించాలన్నదే ఈ ఉత్సవాల ధ్యేయమని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అనుసరించి ఆయన సూచనలతో ముందుకు వెళుతున్నామని.. గిరిజన సంస్కృతి, సంప్రదాయం, సాహిత్యానికి గుర్తింపునిచ్చేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారుల సమన్వయంతో విజయవంతం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పేరు ప్రతిష్టలను జాతీయ స్థాయంలో ఇనుమడింపజేసేలా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్భవ్-2025 పోస్టర్, లోగోను ఆవిష్కరించారు.

# స్టెమీతో 95.94 శాతం మందికి తప్పిన ప్రాణగండం

- **'గోల్డెన్ అవర్'లో 'టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్'తో గుండెకు రక్షణ**
- **ప్రైవేట్‌గా రూ.40 వేలు పైనే..ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితం**
- **అనంత, వైజాగ్, కర్నూలు జిల్లాల్లో అత్యధిక వినియోగం**
- **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి(చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో అకస్మాత్తుగా గుండె నొప్పి వచ్చిన వారికి 'అత్యవసర వైద్యం' (గోల్డెన్ అవర్) కింద స్టెమీ విధానంలో ఇస్తున్న చికిత్స వల్ల గతేడాది జూన్ 1 నుంచి ఈ నెల 15 వరకు 3,027 మంది ప్రాణాలు నిలిచాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 238 ప్రభుత్వ సామాజిక, ప్రాంతీ య, జిల్లా ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టిన 'స్టెమీ' (ST-segment elevation myocardial infraction) విధానం కింద ఖరీదైన 'టెనెక్టెప్లస్' ఇంజెక్షన్ ఉచితంగా ఇవ్వడం ద్వారా విలువైన ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. ఛాతీ నొప్పి లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చిన వారిలో 'టెనెక్టె ప్లేస్' ఇంజక్షన్ అవసరమని గుర్తించిన 3,155 మందిలో 3,027 (95.94%) మంది ప్రాణా లు నిలబడినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు ఇంజెక్షన్ పొందిన మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి అప్పటికే విషమించి ఉండడం, సమయం మించిపోవడం వంటి కారణాలతో ప్రాణాలు విడిచారని పేర్కొన్నారు. ఈ సంఖ్యను ఇంకా తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్సీడీ-4.0 సర్వేలో భాగంగా స్టెమీ విధానం అమలుపై ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంల ద్వారా ఛాతీ నొప్పి లక్షణాలు ఎలా గుర్తించాలన్న దానిపై శిక్షణ ఇవ్వబోతున్నా మని మంత్రి సత్యకుమార్‌కు ఉన్నతాధికారులు నివేదించారు.

**ఆసుపత్రుల్లో సౌకర్యాలు, పరికరాలకు రూ.16.60 కోట్లు**

స్టెమీ విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు 238 ఆసుపత్రుల్లో అవసర మైన పరికరాలు, యంత్రాల కోసం కలిపి రూ. 16.60 కోట్లు ఖర్చుపెట్టారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇంజక్షన్ ధర రూ.40,000 నుంచి 45,000 వరకు ఉంది. ఇతర ఖర్చులు అదనం. ప్రభుత్వం టెండర్ ద్వారా వీటిని కొనుగోలు చేస్తోంది. ఒక్కొక్క ఇంజెక్షన్‌కు రూ.19,000తోపాటు అదనంగా ఇతర మందుల కోసం రూ.6,000 ఖర్చుపెడుతోంది. దీని ప్రకారం ఇప్పటివరకు లబ్ధిపొందిన 3,155 మందికి కలిపి రూ.7.88 కోట్ల వరకు ప్రభుత్వం వ్యయం చేసింది.

**సిద్ధంగా ఇంజెక్షన్లు**

ప్రతి సీహెచ్‌సీలో 3, ఏరియా ఆసుపత్రిలో 4, జిల్లా ఆసుపత్రి లో 5 చొప్పున ఈ ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచుతున్నారు.అవసరాలకు అనుగుణంగా అదనంగా అవసరమైతే తక్షణమే పొందే విధంగా ఇంజెక్షన్లు జిల్లా మందుల గిడ్డంగుల్లో సిద్ధం ఉంచుతున్నారు. స్టెమీ చికిత్స కింద ప్రతి నెలా సగటున 175 మంది ప్రభుత్వాసుపత్రుల్లో టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్ పొందుతు న్నారు. ఈ ఏడాది ఆగస్టులో 201, సెప్టెంబరులో 217, అక్టోబరులో 186 మంది చొప్పున ఇంజక్షన్ పొందారు. ఈనెల 15వ తేదీ వరకు 99 మందికి ఇంజెక్షన్ ఇచ్చినట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు వెల్లడించారు. గత ఏడాది జూన్ 1 నుంచి ఈనెల 15వ తేదీ వరకు రాష్ట్రం లోనే అత్యధి కంగా అనంతపురం జిల్లాలో 617 మందికి స్టెమీ చికిత్స లభించింది. గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఈ సంఖ్య 124 వరకు ఉంది. దూరప్రాం తాలకు చెందిన వారు ఇక్కడి ఆసు పత్రికి వచ్చి అత్యవసర వైద్యం పొంది ప్రాణాలు దక్కించుకు న్నారు. విశాఖ జిల్లాలో 416,కర్నూలు-412, గుంటూరు-354, కాకి నాడ-346, తిరుపతి-213, ఎన్టీఆర్-205, శ్రీకా కుళం-203, కడప-147, ఒంగోలు-134, నెల్లూరు జిల్లాల్లో 108మందికి చొప్పున 'స్టెమీ' వైద్యం అందించి నట్లు డీఎస్‌హెచ్ చక్రధర్‌బాబు మంత్రికి వివరించారు.

**గడ్డకట్టిన రక్తాన్ని కరిగిస్తున్నారు**

స్టెమీ విధానంలో చికిత్స పొందిన వారి గురించి 108 కాల్ సెంటర్ ద్వారా వారి ఆరోగ్య వివరాలను వాకబు చేస్తున్నారు. వీరి వివరాలను ఇకపై ఏఎన్‌ఎంలు, సచివాలయాలకు పంపుబోతున్నా మని అధికారులు మంత్రికి తెలిపారు. రక్త ప్రసరణ తగ్గి గుండెపోటుకు గురైన వారికి తక్షణ వైద్యం కింద స్టెమీ విధానంలో చికిత్స అందిస్తున్నారు. స్టెమీ చికిత్సలో భాగంగా టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్ ద్వారా గడ్డకట్టిన రక్తాన్ని కరిగిస్తున్నారు. దీనివల్ల గుండె కు రక్త ప్రసరణ యథావిధిగా జరగడమే కాకుండా సకాలంలో పెద్దాసుపత్రుల్లో ఉన్నత వైద్యాన్ని పొందడం వల్ల బాధితులు ప్రాణా పాయ పరిస్థితుల నుంచి



బయటపడుతున్నారు.

**'యాప్' ద్వారా కార్డియాలజిస్టులకు వివరాలు**

డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని సామాజిక, ప్రాం తీయ, జిల్లా ఆసుపత్రు (238)ల్లో స్టెమీ విధానం అమల్లో ఉంది. ఈ ఆసుపత్రులకు గుండెనొప్పితో బాధపడుతూ వచ్చిన వారి ఆరోగ్య వివరాలను అక్కడి వైద్య సిబ్బంది తమ పరిధిలోని బోధనా సుపత్రుల్లోని కార్డియాలజీ విభాగానికి 'స్టెమీ' యాప్ ద్వారా (ఈసీజీ, ఇతర సమాచారాన్ని) పంపుతున్నారు. అక్కడి నిపుణులు వాటి ని పరిశీలించి, ఇంజెక్షన్ ఇవ్వాలా? వద్దా? ఇంజెక్షన్ ఇస్తే తదుపరి చికిత్స ఎలా? ఏమీ చేయాలన్న దానిపై విలువైన సలహాలు, సూచనలు వైద్య సిబ్బందికి ఇస్తున్నారు. ఇంజెక్షన్ పొందిన అనంతరం రోగులు బోధనాసుత్రులు లేదా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ పరిధిలోని, ప్రైవేట్ అనుబంధ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్నారు.

# తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి..
- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారునుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగళాఖాతంలో నెలకొన్న అనుకూల పరిస్థితులు కారణంగా తుఫాన్ ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పేరిగే అవకశాం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని నిర్ధేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తులు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి ఉచితంగా టార్పలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున సరఫరా చేస్తున్నామని అన్నారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంతో పాటు ఉత్తరకొస్తా అంతటా ఈ ప్రభావం ఉంటుందని ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు గమనించి రైతులు సమాచారం అందివ్వాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలని సూచించారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వేళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాని సూచించడం జరిగిందని అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

# రైతన్నా..! మీ కోసం కార్యక్రమంలో ప్రభుత్వ విప్



కురుపాం (చైతన్యరథం): వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలోని పెదఖర్జ గ్రామంలో మంగళవారం నాడు రైతన్నా! మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులు కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో ఏం చేయబోతుందనే అంశాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ రెండు విడతలుగా 14000 రూపాయలు రైతులు ఖాతాలో జమ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదేనన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు, ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ క్రాప్ ద్వారా పంటలను నమోదు చేయించుకోవాలని... దాని ద్వారా వచ్చే రాయితీలను పొందాలని రైతులకు సూచించారు. వ్యవసాయశాఖ వారు ఏర్పాటు చేసిన మినుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకి రోడ్డు సౌకర్యం కల్పించాలని, చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. పిఎండిఎస్ నవధాన్యాల సాగు అవగాహన కోసం ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, మాజీ సమితి అధ్యక్షులు వెంపటాపు భారతమ్మ, పిఎఓ పల్లేరిక శంకర్రావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, స్థానిక సర్పంచ్ మండంగి మల్లేష్, పశు వైద్యులు పి లక్ష్మణరావు, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నాయకులు ప్రసాద్ రావు, కొండలరావు, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# రైతే దేశానికి వెన్నుముక : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

- బుడితి లక్ష్మీపురం గ్రామంలో "రైతన్నా మీ కోసం" కార్యక్రమం



నరసన్నపేట (చైతన్యరథం): సారవకోట మండలం, బుడితి లక్ష్మీపురం గ్రామంలో జరిగిన "రైతన్నా... మీ కోసం" కార్యక్రమంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "వ్యవసాయం రాష్ట్రానికి బలమని, తాను కూడా రైతు బిడ్డనేనని అన్నారు. రైతు సమస్యలు తనకు తెలుసునని, అందుకే రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను సంక్షిప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సారవకోట పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పట్ట ఉమామహేశ్వరరావు, పర్లాం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ వైస్ చైర్మన్ పొదిలాపు వేణుగోపాలరావు, సర్పంచ్లు పొదిలాపు కృషతదితరులు పాల్గొన్నారు.

# వాయుగుండంగా బలపడిన తీవ్ర అల్పపీడనం



విశాఖపట్నం (చైతన్యరథం): మలక్కా జలసంధి ప్రాంతంలో, దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. నెమ్మదిగా కదులుతూ మరో 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉన్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాధ్కుమార్ వెల్లడించారు. దీని ప్రభావంతో ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వాయుగుండం జార్జిటౌన్ (మలేసియా)కి పశ్చిమాన 70కి.మీ, కుటామక్మూర్ (ఇండోనేసియా)కు తూర్పున 290 కి.మీ, నాన్కొరి (నికోబార్ దీవులు)కు తూర్పుఆగ్నేయంగా 740కి.మీ, కార్ నికోబార్ (నికోబార్ దీవులు)కి తూర్పు ఆగ్నేయంగా 870కి.మీ దూరంలో కేంద్రీ కృతమై ఉంది. మరోవైపు నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు జనన్నాధరావు వివరించారు. ఇది రాబోయే 24 గంటల్లో ఉత్తర వాయవ్య దిశగా పయనించి వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల ప్రతిస్పందన నిర్వహణశాఖ హెచ్చరించింది.

## తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో బంగారు పతకం సాధించిన కడప అమ్మాయి




తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో ఛాంపియన్ షిప్‌లో కడప అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించింది హైదరాబాదులో జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దికుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప శివమల్లి ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ గెలుచుకుంది. తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరి ఛాంపియన్ షిప్‌లో పెద్ద సోమప్పగారి శివమల్లి చూపిన అసమాన ప్రతిభపై పులివెందులోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పథకాన్ని సాధించి కడప జిల్లా ప్రతిష్టను తెలుగు రాష్ట్రాల వేదికపై చాటి చెప్పిన పెద్ద సోమప్పగారి శివమల్లికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం పెద్ద సోమప్పగారి శివ మల్లి మాట్లాడుతూ... స్వర్ణపతకం సాధించినందుకు చాలా సంతోషంగా ఉన్నానని నా తల్లిదండ్రులు కూడా చాలా సంతోషంగా, గర్వంగా ఉన్నారు అని అన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం : ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 200 మంది లబ్ధిదారులకు రూ. 10.63 కోట్ల విలువ చేసే ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ దస్తావేజుల పంపిణీ చేశారు. స్థానిక రోటరీ ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు యార్లగడ్డ చేతుల మీదుగా ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ పేదలు ఇళ్ళు నిర్మించుకున్న ప్రభుత్వభూములు క్రమబద్ధీకరిస్తూ వారికి పట్టాలి ఇచ్చేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేకత చాలా తీసుకుని జీవో జారీ చేయించి మంగళగిరిలో 3500 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, ఇదే జీఓ ప్రకారం గన్నవరంలో పట్టాలు ఇవ్వాలని తాసిల్దార్ని ఆదేశించిన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు పట్టాలి ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు భూములను క్రమబద్ధీకరిస్తూ రిజిస్ట్రేషన్ ఖర్చు కూడా లేకుండా ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలిస్తున్నట్లు చెప్పారు. పేదలకు తన చేతుల మీదుగా ఇళ్ళ పట్టాలు ఇవ్వటం అదృష్టంగా భావిస్తున్నట్టు యార్లగడ్డ పేర్కొన్నారు. అరాచకాలకు నిలయమైన గన్నవరంలో అరాచకాన్ని పారదోలి అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఇంచార్జ్ సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ళ చిన్నరామారావు,బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు మేడేపల్లి రమ, బోడపాటి రవి, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, గుజ్జర్లపూడి బాబురావు, జాస్తి శ్రీధర్,బిజెపి నాయకులు నాదెండ్ల మోహన్, కానూరు శేషమాధవి,తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

**●48 గంటల్లో ధాన్య రుసుము రైతుల ఖాతాల్లోకి... రైతన్న మీకోసంలో ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కడియం మండలం కడియం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా మంగళవారం రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2 విడతల్లో 46.86 లక్షల రైతు కుటుంబాలకు రూ.6310 కోట్లు అందజేశామని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.14 వేలు ఇచ్చామని సూపర్ సిక్స్ హామీలలో ప్రతి హామీని అమల్లోకి తెచ్చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాలలో సొమ్మును జమ చేయడం కూటమి ప్రభుత్వంకే సాధ్యమైందని పేర్కొన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ, డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అధికంగా రసాయనాలు వాడకుండా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు లభిస్తాయని చెప్పారు. డ్రోన్ల వినియోగం, యాంత్రికరణ, భూసార పరీక్షలు వంటి ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అలానే రైతులకు ఏరువాక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ యాప్‌లో రైతుల వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో ఎం.పి.పి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, మండల తెదేపా అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ వెలుగుబంటి నాని, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, సర్పంచ్ అన్నదేవుల చంటి, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ జమ్మి, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పాతూరి రాజేష్ రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ కోసం రూ.14 వేల కోట్లు సిద్ధం

అనపర్తి (చైతన్యరథం): రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రాపురం, పొలమూరు ఆర్ఎస్కే కేంద్రాలను ఆయన సందర్శించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం కనీస మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. గతేడాది కన్నా రూ.72 అధికంగా చెల్లిస్తుందన్నారు. రైతు కుటుంబానికి ఆదాయం బాగుండాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ కోసం రూ.14 వేల కోట్లు సిద్ధం



చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

# నిడదవోలు చరిత్ర చాటేలా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

**●రూ.131 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు నారాయణ, నిమ్మల, కందుల**



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు చరిత్ర చాటేలా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరుగనున్నాయి. నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడి నవంబర్ 30వ తేదీకి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో, వివిధ సేవా సంఘాల సహకారంతో నవంబర్ 23 నుండి 28 వరకు వేడుకలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నిడదవోలు నియోజకవర్గంలో గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునీకీకరణ, ప్రధాన రహదారులు తదితర రూ.131 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలు ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిడదవోలు అభివృద్ధిలో భాగస్వాములైన వారిని, నిడదవోలు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పలువురిని ఘనంగా సన్మానించనున్నారు. మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటినుండి నేటి వరకు పురపాలక సంఘంలో విధులు నిర్వర్తించిన ఛైర్మన్లు, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించనున్నారు.

డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఐ లవ్ నిడదవోలు సెంటర్ దగ్గర ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 10 వరకు ఫుడ్ ఫెస్టివల్, ఫ్లవర్ షో, విద్యార్థులకు డ్యాన్స్, క్విజ్, డ్రాయింగ్ కాంపిటీషన్స్, జానపద కళల ప్రదర్శన తదితర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు గారు రచించిన నిడదవోలు చరిత్రకు సంబంధించిన పుస్తకం అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిడదవోలు పట్టణంలో ప్రధాన కూడళ్లు, చారిత్రాత్మకమైన ల్యాండ్ మార్క్ లు, టెంపుల్స్, బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, వీధులను అందంగా అలంకరించి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలకనున్నారు. ప్రధానంగా నిడదవోలు పట్టణంలో 5 ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేసి కడియం నర్సరీల నుండి తెప్పించిన పూలతో ఫ్లవర్ షోలు ఏర్పాటు చేయడంతోపాటు పర్యావరణం, ఉద్యానవనంపై అవగాహన కల్పించి ప్రోత్సహించనున్నారు.

నవంబర్ 26న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నవంబర్ 27న జిల్లా ఇన్ చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు వేడుకలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారికి దాదాపు 150 మంది కళాకారులతో ఘనస్వాగతం పలకనున్నారు. నవంబర్ 26న మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగం ఉండనుంది. నిడదవోలు ప్రస్థానాన్ని, ప్రాశస్త్యాన్ని, గత వైభవాన్ని, కూటమి ప్రభుత్వం వచ్చినానంతరం నిడదవోలు లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడనున్నారు. భవిష్యత్తులో నిడదవోలును ఏ రకంగా తీర్చిదిద్దాలో రూపొందించుకున్న సమగ్రమైన ప్రణాళికను వెల్లడించనున్నారు. నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఇప్పటికే 16 నవంబర్ 5కే రన్ అండ్ వాక్ నిర్వహించాం.అద్భుతమైన స్పందన వచ్చింది.దాదాపు 4000 మంది 5కే రన్ అండ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానికంగా చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిడదవోలు చరిత్ర గురించి వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్, చెస్, క్యారమ్స్, ముగ్గుల, పాటల, డాన్స్ పోటీలు నిర్వహించారు. 24 నవంబర్ న బాయ్స్ హైస్కూల్‌లో కబడ్డీ పోటీలు నిర్వహించారు.

# రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి

**●జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడి... రూ.2.68 కోట్లతో రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన**



జగ్గంపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన జగ్గంపేట మండలం మల్లిశాల నుండి తిరుమలయపాలెం వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డుకు 68 లక్షలతో బీటీ రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు. కాట్రావులపల్లి నుండి సీతానగరం వెళ్లే రహదారికి రెండు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, పైడిపాల సూరిబాబు, ఏలేశ్వరం మండలం టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పురం శెట్టి శివాజీ, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమ్మిల వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య కంటే రామారావు, బిక్కిన బాబి, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ఆర్ అండ్ బి ఈ ఈ రాఘవరావు, ఆర్ అండ్ బి జె ఈ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం



ప్రత్తిపాడు (చైతన్యరథం): ప్రతిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులతో కలిసి గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తూ కర పత్రాలు పంచుతూ... పథక లక్ష్యాలు, ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని, ఇది రైతులపై భారం తగ్గించి, సమయానికి విత్తనాలు వేయడానికి, పంటలను సాగు చేసేందుకు ఉపయోగపడుతోందన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వానికి ఎమ్మెల్యే సత్యప్రభ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం



కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు మండలం నందమూరు గ్రామంలో రైతన్న సేవలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఇంటింటా ప్రచారంలో ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పథక ప్రయోజనాలు, అర్హతలు మరియు రైతులకు అందుతున్న నిధుల వివరాలు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు క్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని ప్రతి అర్హులైన రైతుకు పీఎం కిసాన్ లబ్ధి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలతో ఎవరూ లబ్ధి కోల్పోకుండా చూడడం రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వేదికగా మంగళవారం గ్రీవెన్స్ డే ఒక మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, మహిళల సమస్యలు వింటూ, అవి పరిష్కారమవుతున్నప్పుడు కలిగే సంతృప్తి ఎంతో గొప్పదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రతి మంగళవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మహిళా గ్రీవెన్స్ డే ఆరవవారం విజయవంతంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవి ప్రతి మహిళతో ఒక్కొక్కరితో సమావేశమయ్యారు. గత ఆరు వారాలలో మొత్తం 300కు పైగా మహిళల నుండి అర్జీలు స్వీకరించగా, వాటిలో దాదాపు 200 అర్జీలకు ఇప్పటికే సమాధానాలు ఇవ్వడం, సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార దిశగా తీసుకెళ్లడం జరిగినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మిగిలిన పెండింగ్ గ్రీవెన్సులను కూడా క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేసుకుంటూ మహిళల కోసం ప్రత్యేకంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పశ్చిమ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళల పక్షంలో నిలబడి, ఆడపిల్లలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఉండేలా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. పిచ్చి మొక్కలు, ఖాళీ స్థలాల సమస్యలు, కుక్కల బెడద, డ్రైనేజ్ ఇబ్బందులు, రోడ్లు లేకపోవడం వంటి స్థానిక అభివృద్ధి సమస్యలతో పాటు కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ వేదింపుల సంబంధిత ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కేసులన్నింటినీ లాయర్ విజయలక్ష్మి సహకారంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దిశా స్టేషన్ నుండి ఒక ఎస్సైను ఆఫీసుకు డ్యూటీకి పంపేలా ఏర్పాటు చేసి, మహిళల లా అండ్ ఆర్డర్ సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం

**●కత్తివెన్ను గ్రామంలో రైతున్నా మీ కోసం కార్యక్రమం**



రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మన కూటమి ప్రభుత్వం, కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మన రైతన్నలు కేవలం పంట పండించడమే కాదు, లాభసాటిగా మార్కెటింగ్ చేసుకునేలా తీర్చిదిద్దుతాం. "రైతే దేశానికి వెన్నెముక" అనే నినాదాన్ని నిజం చేస్తూ, వారి అభ్యున్నతికి నా వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పంట నాటినప్పటి నుండి కోసే వరకు, ఆఖరికి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ రైతన్నలకు అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెడన (చైతన్యరథం): ఆధునిక వ్యవసాయానికి ఈ వేదికగా, మన రైతన్నలకు సాగులో ఉన్న సమస్యలపై శాస్త్రీయ పరిష్కారాలు, కొత్త పంట రకాలు, దిగుబడి పెంచే ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వ సహకారంతో

## నారా లోకేశ్ సహకారంతో కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 74వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ వ్యాప్తంగా శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేస్తున్నారని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తేనే వారి కుటుంబంతో పాటు సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు మేలు చేసేందుకే... పంచ సూత్రాల అమలు

**●నందివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచ సూత్రాలపై గ్రామ గ్రామాన రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నందివాడ మండలంలో మంగళవారం నిర్వహించారు. మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము...అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు... అనే పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో – మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతన్నను రోడ్డుపాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళ్తుందన్నారు.

## రైతును రాజును చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం : బోడే

పెనమలూరు (చైతన్యరథం): రైతుకు అండగా ఉంటూ, దిగుబడి ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతును రాజుగా చూడాలన్నదే మా బాధ్యత అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం పెనమలూరు నియోజకవర్గం గంగూరు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా నీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్... కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయంలో రాబడికి తీసుకోవాల్సిన చర్యలు రూపొందించి, పంచసూత్రాల రూపంలో రైతుకు తెలియచేస్తూ, పంటలో దిగుబడి సాధించేలా రైతుకు తోడ్పాటు ఇచ్చేవిధంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ... సాగుకు అవసరమైన నీటి లభ్యత, సాధారణ పంటలు, వాణిజ్య పంటలలో రాబడిని బట్టి దిగుబడి ద్వారా ఆర్థిక బలోపేతానికి రైతుకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య పంటలలో అంతరపంటలు సాగు చేయడం, సేంద్రీయ ఎరువుల ద్వారా భూమిలో పోషక విలువలు పెంచుతూ, దిగుబడి పెరిగేలా, సాంకేతికంగా డ్రోన్స్ వినియోగం ద్వారా ఖర్చు తగ్గించుకోవడం ద్వారా , రైతును రాజుగా చూడాలనే ప్రయత్నంలో రైతులకు ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారులను, సిబ్బందిని రైతుకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతికి ధీటుగా విజయవాడ అభివృద్ధి పురోగతి

**●రూ.2వేల కోట్ల అంచనాతో తయారవుతున్న డిపిఆర్**

**●ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి వేగానికి సరితూగేలా విజయవాడ నగరాన్ని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నదని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. నగర మౌలిక వసతుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.93.08 లక్షల వ్యయంతో తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ పాత ఐదో నెంబర్ మార్గంలో మెట్రోపాలిటన్ హోటల్ వద్ద వెయ్యి మీటర్ల డ్రెయిన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శంకుస్థాపన చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌లకు స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి ఘన స్వాగతం పలికారు. వర్షపు నీటి డ్రైను నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ నగరాన్ని పూర్తిస్థాయిలో మార్చేందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని, స్ట్రామ్‌వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థలను సమూలంగా మెరుగుపరచాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యంతో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.2,000 కోట్ల డీపీఆర్ సిద్ధమవుతోందని వివరించారు. ఈ ప్రణాళిక అమలు అయితే నగరంలో వర్షం పడినప్పుడు చుక్క నీరు కూడా రోడ్డు మీద నిల్వ ఉండకుండా నగరానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కొండప్రాంతాల్లో కూడా మంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులతో పెద్దఎత్తున రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.

**అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ...** నగర అభివృద్ధిని సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో డీపీఆర్ సిద్ధమవుతున్నదని, వచ్చే రెండేళ్లలో మొత్తం రోడ్లను, ప్రధాన డ్రెయిన్ వ్యవస్థలను, స్ట్రామ్‌వాటర్ లైన్లను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. విజయవాడ రాజధాని ప్రాంతంగా ప్రకటించబడిన తర్వాత కనకదుర్గమ్మ ఫ్లైఓవర్, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ వంటి అనేక ప్రాజెక్టులు అమలయ్యాయి. అయితే మధ్యలో వచ్చిన ఐదేళ్ల గ్యాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత వినాశం, ఎంత విధ్వంసం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. ఈ ఐదేళ్ల గ్యాప్‌లో నగరం ఎదుర్కొన్న సమస్యలను ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా పూడ్చి మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని తెలిపారు. 2029 నాటికి విజయవాడను అన్ని విధాలుగా పరిశుభ్రంగా, ఆధునికంగా, దేశంలో ఆదర్శ నగరంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.

**కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ...** తన డివిజన్ అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నిత్యం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

# రైతుల అభ్యున్నతే లక్ష్యం... రెండవ విడత నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కాకర్ల..!



ఉదయగిరి (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేనంతగా రబీ పంటలకు నీటి సరఫరా సమృద్ధిగా అందించే దిశగా మరో కీలకమైన ముందడుగు పడింది. జలదంకి మండలం అన్నవరం గ్రామం సమీపంలోని చిన్నక్రాక బ్యాలెన్సింగ్ గేటు నుండి దిగువ ప్రాంతాలైన బ్రాహ్మణక్రాక మేజర్, గౌరవరం మేజర్ కాల్వలు మరియు కావలి పెద్ద చెరువుకు రెండవ విడతగా నీటిని విడుదల చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి సతీమణి కాకర్ల ప్రవీణ హాజరయ్యారు. వారు స్వయంగా గేట్లును ఎత్తి పంటభూముల కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ... "రైతుల సమస్యలను అర్థం చేసుకొని, వారికి అండగా నిలబడటం మా కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రైతుల కళ్లల్లో కనిపించిన ఆనందం మా ప్రయత్నాలకు నిదర్శనం. ఇది నిజమైన రైతు ప్రభుత్వం" అని తెలిపారు. అలాగే, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రెండు విడతలలో 14,000 రూపాయలను అందజేస్తూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేవలను ఆయన ప్రశంసించారు.రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న మరిన్ని సానుకూల చర్యలను ప్రస్తావిస్తూబిందు సేద్యానికి 90% వరకు సబ్సిడీ అందిస్తున్నామనీ, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే ఎన్నో సంస్కరణలను అమలు చేస్తున్నామనీ ఎమ్మెల్యే తెలియజేశారు.

# జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన

●చీరాలలో పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): నియోజకవర్గ స్థాయిలో నయి చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు కార్యక్రమం చీరాల నియోజకవర్గస్థాయిలో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమంపై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఏఎంసీ చైర్మన్ కౌత్రపు జనార్దనరావు చీరాల మరియు వేటపాలెం మండల సమైక్య సభ్యులు పోస్టర్ ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచారం చేసి అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సమాజంలో స్త్రీ మరియు పురుషులు సమానత్వానికి జండర్ ఈక్వాలిటీ పాటించాలన్నారు. పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందు ఉండటం జరిగిందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో స్త్రీలు ముందు ఉండటం శుభసూచికమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే వేమిరెడ్డి

● రైతు కూలీల కొరత అధిగమించాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలి



కోవూరు (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. రైతన్నా.. మీ కోసం 2 వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో వరి పొలాల మధ్య ఏర్పాటు చేసిన వేదికపై ఆధునిక వ్యవసాయ విధానాలు మరియు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. కోవూరు నియోజకవర్గాన్ని తానెంతో అభివృద్ధి చేశా చేయడానికి ఇంకేం లేదన్న మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ 20 ఏళ్లుగా పూడికతీతకు నోచుకోని సాగునీటి కాలువల దుస్థితిని ఆమె ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడికలు తీసాక ఆయకట్టు మొదటి ఎకరా నుంచి చివరి ఎకరా వరకు ఆటంకం లేకుండా సాగునీరు పారుతున్న వైనం పై ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పొలాలు పరాధీనం కాకుండా కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. గత రబీ సీజన్ లో రైతులకు గిట్టుబాటు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే ప్రభుత్వం హమాలీ కూలీలతో సహా రైతుల ఖాతాలలో డబ్బులు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మారుతున్న కాలంతో పాటు ప్రజల ఆహార అలవాట్లు మారాయని మార్కెట్ లో డిమాండ్ వుండే పంటలనే రైతులు పండించాలని సూచించారు. పాడిరైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆక్వా జోన్ పరిధిలోని రైతులకు యూనిట్ 1 రూపాయ 50 పైసలకే విద్యుత్ సరఫరా తదితర విషయాలను ఆమె రైతులకు వివరించారు. రైతులకు సాగు సంబంధిత సూచనలు, సలహాలు అందివ్వడంలో స్థానిక వ్యవసాయ అధికారిణి చూపుతున్న చొరవను ఆమె ప్రశంసించారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని 2 విడతలుగా అమలు రైతులకు అండగా నిలిచామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు చదువుకుంటున్న కారణంగా వ్యవసాయ రంగంలో కూలీల కొరత తప్పదని సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులకు తిరుగుండదన్నారు. రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్రం సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ చిత్తశుద్ధిని ఆమె ప్రజలకు వివరించారు.పి4 విధానం ద్వారా విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# రైతును రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి



కనిగిరి (చైతన్యరథం): రైతును రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. కనిగిరి మండలం లింగారెడ్డిపల్లిలో మంగళవారం రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అధిక లాభాలు వచ్చే పంటలపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై పట్టు సాధించాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొత్తరకాల విత్తనాల వినియోగంపై వ్యవసాయాధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఇంటికి ఎమ్మెల్యే కురుగుండ్ల



వెంకటగిరి (చైతన్యరథం): రైతన్నలకు సంపూర్ణ భరోసా కల్పించే లక్ష్యంతో, శాసనసభ్యులు కురుగుండ్ల రామకృష్ణ కలవలపూడి పంచాయితీలోని జీకే పల్లి గ్రామ రైతు నివాసాలకు నేరుగా వెళ్లి పర్యటించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, అధికార యంత్రాంగం మరియు రైతు నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రైతులను స్వయంగా కలిసి, వారి దైనందిన జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, సాగునీటి లభ్యత, ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్న తీరు, పంటలకు గిట్టుబాటు ధరలు, మరియు ఎరువుల పంపిణీ వంటి కీలక అంశాలపై రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ మాట్లాడుతూ... "రైతన్నల కష్టాలు కేవలం కార్యాలయంలో కూర్చుని తెలుసుకునేవి కావు. వారి ఇళ్లకు, పొలాలకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా చూస్తేనే సరైన పరిష్కారం లభిస్తుంది. ఈ పర్యటనలో తెలుసుకున్న ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని, తక్షణమే వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాను. అన్నదాత సుఖీభవ అనే మా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చే వరకు నేను, నా బృందం నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం." అని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరిగినా సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు వేయవద్దు

●దిగుబడులు పెరగడంతో పంటలకు డిమాండ్ తగ్గుతుంది... ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలి



రాప్తాడు (చైతన్యరథం): రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు సాగు చేసి నష్టపోవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కేంద్రీయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో కలిసి ఆమె ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన పత్రాన్ని వారికి అందజేశారు. అన్నదాత సుఖీభవ మీకు అందిందా.... రెండు విడతలుగా ఎంత మేర సాయం అందింది.. ఇందు కోసం ఎవరికైనా డబ్బు ఇచ్చారా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. రైతులంతా ఈ పథకం విషయంలో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు 50% సబ్సిడీతో పశువుల దాణా అందజేశారు. ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత వివరించారు. ముఖ్యంగా గ్రామంలో కానీ.. లేదా ఒక మండలంలో కానీ.. జిల్లాలో కానీ రైతులంతా ఒకే రకం పంటలు ఒకే సీజన్లో సాగు చేయడం వల్ల గిట్టుబాటు ధరలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎప్పుడైనా పంటలు తక్కువగా ఉన్నప్పుడు ధరలు బాగుంటాయన్నారు. రైతులంతా ఒకేసారి పంటలు సాగు చేయడం వల్ల దిగుబడులు ఎక్కువై ఎగుమతులు ఉండవన్నారు. ప్రస్తుతం టమోటా, అరటి, మొక్కజొన్న పంటల విషయంలో అదే జరుగుతోందన్నారు. రైతులు ఎప్పుడెప్పుడు, ఏ పంటలు సాగు చేయాలి, దిగుబడులు ఎక్కువగా రావాలంటే ఏం చేయాలి... వైరస్ లు వచ్చినప్పుడు ఎలాంటి మందులు పిచికారి చేయాలి వంటి అంశాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు రైతులను అడ్డం పెట్టుకొని కొత్తరకం డ్రామాలు మొదలు పెట్టారన్నారు. అధికారంలో ఉండగా ఏ ఒక్క రైతుకు కూడా న్యాయం చేయని వారు ఇప్పుడు రోడ్డెక్కి నిరసనలు చేస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉండగా కనీసం ఒక రైతుకైనా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారా అని నిలదీశారు.

# రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం మండలం పాత గొల్లవిడిపి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి గ్రామంలో నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు.



## గురుతేగ్ బహదూర్ త్యాగం నిరుపమానం

### స్మారకనాణెం, తపాలా బిళ్ల విడుదల చేసిన మోదీ

కురుక్షేత్ర: సిక్కుల తొమ్మిదో గురువు తేగ్ బహదూర్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘన నివాళులర్పించారు. సత్యం, ధర్మం, విశ్వాసాలకు ఆయన ప్రతిరూపమని అభివర్ణించారు. మంగళవారం గురు తేగ్ బహదూర్ 350వ అమరవీరుల వార్షికోత్సవంలో ప్రధాని పాల్గొన్నారు. గురుతేగ్ బహదూర్ స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేశారు. 'సత్యం, ధర్మం పరిరక్షణకు కృష్ణ భగవానుడు నిలిచిన గడ్డ ఇది. గురు తేగ్ బహదూర్ సైతం సత్యం, ధర్మ, మత విశ్వాసాల పరిరక్షకులుగా నిలిచారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గురు తేగ్ బహదూర్ స్మారక తపాలా బిల్ల, నాణెం విడుదల చేస్తున్నందుకు భారత ప్రభుత్వం గర్విస్తోంది. మొఘలుల హయాంలో తేగ్ బహ దూర్ ఎంతో సాహసం చూపించారని, కశ్మీరీ హిందువులను ఇస్లాంలోకి బలవంతంగా మతమార్పిడి చేస్తుంటే దానిని వ్యతిరేకించి వారికి అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన జీవితం, త్యాగం స్ఫూర్తిదాయకం. ఔరంగజేబు పాలనలో కూడా తన సిద్ధాంతాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదు. మత పరిరక్షణకు తన తలను కూడా సమర్పించారని అన్నారు. కాగా, కురుక్షేత పర్యటనలో భాగంగా శ్రీకృష్ణ భగవానుడు మహాభారత యుద్ధంలో వాడిన పవిత్ర శంఖం పాంచజన్యం గుర్తుగా నిర్మించిన 'పాంచజన్య మెమోరియల్'ను ప్రధాని ప్రారంభించారు. హర్యానా ముఖ్య మంత్రి నయబ్ సింగ్ సైనీ కూడా ప్రధాని వెంట పాల్గొన్నారు.

## బెంగాల్‌ను టచ్ చేయాలని చేస్తే దేశాన్ని కుదిపేస్తాం..

### ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీలో మమతాబెనర్జీ


కోల్‌కతా: బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని, బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా బనగావ్‌లో మంగళవారం భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంగాల్‌లో బీజేపీ ఆటలు చెల్లవని అన్నారు. బీహార్‌లో ఎన్నికలు జరిగాయి.. పాపం అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు బెంగాల్‌లో ఎంత మాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ)ను వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు.

## బీఎల్‌ఓల మరణాలపై నివేదిక

### సీఓలకు సీఈసీ ఆదేశం

న్యూఢిల్లీ: తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుంచి మంగళవారం నివేదికలను కోరింది. బీఎల్‌ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీం కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్‌ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్‌ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. ఇవి ఎస్ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు. ఈ ప్రక్రియతో ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి? ఎన్ని మృతదేహాలు చూడాలని మమతాబెనర్జీ ప్రశ్నించారు. బీఎల్‌ఏలకు సరైన వనరులు కల్పించకుండా హడావిడిగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించడమే ఈ మరణాలకు కారణమని అన్నారు.

# రామభక్తుల సంకల్పం సిద్ధించింది: మోదీ







లక్నో: భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మంగళవారం బాలరాముడి ఆలయ శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**త్యాగధనుల కలలు నేటితో సాకారం**

రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధాన మంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈరోజు ఎంతో శుభదినమని, రామ భక్తుల ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా (వీహెచ్‌పీ సీనియర్ నేత), అశోక్ (అశోక్ సింఘాల్) సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ ప్రక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు.

**500 ఏళ్ల నిరీక్షణ..**

**కాషాయ జెండా, భగవద్ధ్వజం, ధర్మధ్వజం**

రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవద్ధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాల రాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈ దేశంలో పుట్టిన వారంతా మన పెద్ద సోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మన వైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రామాలయ శిఖరంపై ధ్వజారోహణ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమర్ ఆత్మాహుతి దాడిచేసింది అందుకే..





న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నవంబర్ 10వ తేదీన కారు బాంబు దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఉమర్ ఉన్ నబీ అనే డాక్టర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు అరెస్ట్ అయిన టెర్రరిస్టులను విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. 2016లో భద్రతా దళాల కాల్పుల్లో టెర్రరిస్ట్ బుర్హాన్ వాణి చనిపోయాడు. అతడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఉమర్ భావించినట్లు సమాచారం. అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడటానికి ఇది కూడా ఓ కారణంగా తెలుస్తోంది. ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన టెర్రరిస్ట్ డాక్టర్ ముజమిల్ షకీల్.. ఉమర్‌కు 'ఎమిర్' అన్న బిరుదు ఇచ్చాడు. ఇక, అప్పటినుంచి ఉమర్ తనను తాను మిగిలిన టెర్రరిస్టులకు ఓ పరిపాలకుడిగా.. నాయకుడిగా.. యువరాజుగా చెప్పుకునే వాడని సమాచారం. పోలీసుల అదుపులో ఉన్న షాహీన్ సాయీద్ కూడా దర్యాప్తు అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముజమిల్ షకీల్ కూడా పోలీసుల అదుపులో ఉన్నాడు. ఉమర్‌కు తమ గ్రూపులో మంచి గౌరవం ఉందని, అతడి అనుభవం కూడా ఎక్కువేనని ముజమిల్ చెప్పినట్లు సమాచారం. ఉమర్‌తో పోల్చుకుంటే తాను ఓ సాధారణ కూలీ లాంటి వాడినని ముజమిల్ చెప్పాడట. 'ఆపరేషన్ ఎమిర్' పేరుతోటే ఆత్మాహుతి దాడికి వ్యూహ రచన జరిగినట్లు ముజమిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. ఉమర్‌కు 9 భాషలు తెలుసు. టెర్రరిస్టుల గ్రూపులో అతడే తెలివైన వాడు. చనిపోయే వరకు తను మతం కోసమే ఇదంతా చేస్తున్నట్లు భావించేవాడు.

# కోటి ఉద్యోగాలు..కొత్తగా టెక్ హబ్

### మంత్రివర్గ సమావేశంలో నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్టన్ ఇండియా టెక్ హబ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు. డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్టన్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్దనున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు. సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన తొమ్మిది చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చీఫ్ సెక్రటరీ వివరించారు.

# భారత్‌లో తాలిబాన్ మంత్రి

**- సహించలేకపోతున్న దాయాది పాకిస్థాన్**


**- అఫ్గాన్‌పై దాడులు.. భగ్గుమన్న ఘర్షణలు**



అఫ్గానిస్థాన్–పాకిస్థాన్ ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. సోమవారం అర్ధరాత్రి అఫ్గాన్‌పై పాక్ గగనతల దాడులకు పాల్పడింది. డ్రోన్లను ప్రయోగించడంతో ఖోస్ట్ ప్రావిన్స్‌లోని పలు నివాసాలు ధ్వంసమయ్యాయి. పదిమంది ప్రాణాలు కోల్పోగా.. అందులో తొమ్మిదిమంది చిన్నారులే ఉన్నారని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఇతర ప్రావిన్స్‌ల్లోనూ ఈ దాడుల ప్రభావం కనిపించిందని పేర్కొంది. అఫ్గాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ భారత్ పర్యటన వేళ పాక్ ఈ దాడులకు పాల్పడటం గమనార్హం. గతంలోనూ దాయాది ఇదేతరహా దుశ్చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి ఆమిర్‌ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో కాబుల్‌లో భారీ పేలుళ్లు కలకలం సృష్టించాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్ వలీ మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ ఫైటర్ జెట్లు దాడి చేసినట్టు అప్పట్లో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వ వర్గాలు సమర్థించుకున్నాయి. పాకిస్థాన్‌లో సోమవారం ఆత్మాహుతి దాడులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. పెషావర్‌లోని ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయంపై ఉగ్రవాదులు దాడులు చేయడంతో పారామిలిటరీ కార్యాలయం కాంపౌండ్ లోపల వరుస పేలుళ్లు సంభవించినట్టు పాక్ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన చోటుచేసుకుంది. తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు అఫ్గానిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని షరీఫ్ ప్రభుత్వం ఆరోపిస్తూ ఈ దాడులు చేస్తోంది. దాంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు జరిగాయి. పక్క దేశంనుంచి వస్తున్న దురాక్రమణలకు మాత్రమే ప్రతిస్పందిస్తున్నామన్నట్లుగా ఇరువర్గాలు ఆ సందర్భంగా వాదించుకున్నాయి. చివరకు కాల్పుల విరమణకు అంగీకరించాయి. తాజా దాడితో మళ్లీ రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# భారత సరిహద్దుల్లో చైనా డ్రోన్ పరీక్షా కేంద్రం

తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి శాంతిభద్రతలు కాపాడుకోవడమే లక్ష్యంగా భారత్– చైనా మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల సరిహద్దుల్లో ప్రశాంతత నెలకొన్నప్పటికీ.. చైనా టిబెట్‌లోని భారత సరిహద్దు సమీపంలో తన సైనిక మౌలిక సదుపాయాలను విస్తరిస్తూనే ఉంది. వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి తమ స్థానాన్ని బలోపేతం చేయడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనిక వసతుల నిర్మాణ సౌకర్యాలు, లాజిస్టిక్స్ హబ్‌లను నిర్మిస్తోంది. ఇందులోభాగంగా తాజాగా చైనా టిబెట్‌లో మానవ రహిత విమానాల, డ్రోన్ల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు అమెరికా వైమానిక దళంలో భాగమైన చైనా ఏరోస్పేస్ స్టడీస్ ఇనిస్టిట్యూట్ తన నివేదికలో వెల్లడించింది. దాదాపు 4,300 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ కేంద్రంలో 720–మీటర్ల రన్వే, నాలుగు హ్యాంగర్లు, పరిపాలనా భవనాలున్నట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలోని కఠినమైన వాతావరణ పరిస్థితులవల్ల సైనికుల ఆరోగ్య పరిస్థితులు, కార్యకలాపాలపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్టు నివేదిక అంచనా వేసింది. గతంలో టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో సరైన రవాణా, నెట్‌వర్క్ సదుపాయాలు లేకపోవడం వల్ల చైనా సరిహద్దుల్లో బలగాల మోహరింపు పరిమితంగా ఉండేది. దీంతో భారత్ సరిహద్దుల్లో పీఎల్‌ఏ సైనికులు మోహరించేందుకు వీలుగా సౌకర్యవంతమైన వాతావరణం సృష్టించుకోవడానికి కొన్నేళ్లుగా చైనా ఏర్పాట్లు చేస్తోంది. రోడ్ల విస్తరణ, అవుట్ పోస్టుల నిర్మాణం, క్యాంపుల ఏర్పాటువంటి చర్యలు చేపడుతోంది. తాజాగా టిబెట్‌లో మానవరహిత విమానాల పరీక్షా కేంద్రం, సైనిక వసతుల నిర్మాణ సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో డ్రాగన్ సరిహద్దుల్లో తన బలాన్ని పెంచుకుంటున్నట్టు తెలుస్తోంది.




# ఎంబీహెచ్‌పై ఉగ్ర ముద్ర

- **కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన ట్రంప్**
- **చర్యలకు మార్కో రూబియో, స్కాట్ బెసెంట్లకు ఆదేశాలు**



‘ముస్లిం బ్రదర్ హుడ్’ సంస్థలను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ముద్ర వేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలు చేపట్టారు. ట్రంప్ చర్యలతో అరబ్ ప్రపంచంలోని పురాతన, అత్యంత ప్రభావవంతమైన ఉద్యమం ఆంక్షల పరిధిలోకి రానుంది. వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. లెబనాన్, ఈజిప్టు, జోర్డాన్‌వంటి ముస్లిం బ్రదర్స్‌హుడ్ సంస్థలపై చర్యలు తీసుకునేవిధంగా నివేదిక సమర్పించాలని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఇప్పటికే అధ్యక్షుడు సంతకాలు చేశారు. నివేదిక అందిన 45 రోజుల్లోపు ఆ సంస్థలపై ఎలాంటి ముద్ర వేయాలో అనే అంశంపై మంత్రులు ముందుకువెళ్లాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ దేశాలలోని ముస్లిం బ్రదర్ హుడ్ అనుబంధ సంస్థలు ఇజ్రాయెల్, యూఎస్ భాగస్వాములపై హింసాత్మక దాడులకు మద్దతివ్వడం, ప్రోత్సహించడం వంటివి చేస్తున్నాయని ట్రంప్ పరిపాలన ఆరోపించింది. వీరు మిలిటెంట్ గ్రూప్ అయిన హమాస్‌కు మద్దతుగా ఉన్నట్టు పేర్కొంది. ‘ముస్లిం బ్రదర్‌హుడ్ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవాలని ట్రంప్ నిర్ణయించుకున్నారు. ఇది పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలు, మిత్ర దేశాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదం, అస్థిరత ప్రచారాలకు ఆజ్యం పోస్తుంది’ అని ఫ్యాక్ట్ షీట్ తెలిపింది. ట్రంప్ పరిపాలన ఈ ముస్లిం బ్రదర్ హుడ్ ఉద్యమాన్ని ఉగ్రవాద సంస్థగా గుర్తించడానికి కృషి చేస్తున్నారని రూబియో అన్నారు. ట్రంప్ తన మొదటి పదవీకాలంలో కూడా ఇలాంటి ప్రయత్నాలే చేశారు. టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కూడా ఇటీవల ముస్లిం బ్రదర్‌హుడ్‌పై చర్యలు తీసుకున్నారు. ఇది రాష్ట్రస్థాయికే పరిమితమవుతుంది. ఈ ముస్లిం బ్రదర్ హుడ్ అనేది 1920లో ఈజిప్టులో స్థాపించారు. ఇస్లామిక్ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమే దీని లక్ష్యం. అరబ్ దేశాలకు వేగంగా వ్యాపించిన ఈ సంస్థ రహస్యంగా పనిచేస్తుంది.

# వేధించలేదు.. నిర్బంధించలేదు

- **నిబంధనల మేరకే తనిఖీల ప్రక్రియ పూర్తిచేశాం: చైనా**
- **షాంఘై ఎయిర్‌పోర్టులో భారత మహిళకు వేధింపుల ఘటన**



అరుణాచల్‌ప్రదేశ్ అంశంపై చైనాలోని షాంఘై విమానాశ్రయంలో భారత మహిళ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్‌కు వేధింపులు ఎదురైన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. నిబంధనలకు అనుగుణంగానే తాము వ్యవహరించామంటూ సమర్థించుకుంది. పెమా ఆరోపించినట్టుగా చైనాలో ఆమెకు ఎలాంటి వేధింపులు, నిర్బంధ చర్యలు ఎదురుకాలేదని మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగశాఖ ప్రతినిధి మావో నింగ్ సమాధానమిచ్చారు. ఆ ప్రయాణికురాలికి ఎయిర్‌లైన్ సంస్థ ఆహారం అందించిందని, విశ్రాంతికి స్థలం కేటాయించిందని పేర్కొన్నారు. “సరిహద్దు తనిఖీలు నిర్వహించే అధికారులు చట్టాలు, నిబంధనల ప్రకారం మొత్తం ప్రక్రియను పూర్తి చేసినట్టు మా దృష్టికి వచ్చింది. సదరు ప్రయాణికురాలి హక్కులకు ఎలాంటి భంగం కలిగించలేదు” అని పేర్కొన్నారు. అక్కడితో ఆగకుండా.. జాంగ్నాన్ (అరుణాచల్‌కు చైనా పేరు) ఎల్లప్పుడూ తమ భూభాగమేనని మరోసారి నోరుపారేసుకున్నారు.

**అసలేం జరిగిందంటే..?**

నవంబర్ 21న పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే భారత మహిళ లండన్‌నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనాలోని షాంఘైలో దిగింది. అక్కడ తన పాస్‌పోర్టును అధికారులు తనిఖీ చేశారని ఆమె చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్‌ప్రదేశ్ అని ఉండటంతో... అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు తన పాస్‌పోర్టు చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. అరుణాచల్ చైనాలో భాగమని వ్యాఖ్యలు చేయడంతోపాటు చైనీస్ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని వాపోయిన సంగతి తెలిసిందే. కనీసం ఆహారం కొనేందుకు కూడా అనుమతించలేదని, భారత దౌత్య సిబ్బంది సహాయంతో తాను అక్కడినుంచి బయటపడ్డానని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను ఇప్పటికే భారత ప్రభుత్వం ఖండించింది. అరుణాచల్‌ప్రదేశ్ ముమ్మాటికీ భారత్‌లో భాగమేనని, ఆ రాష్ట్ర ప్రజలు భారత పాస్‌పోర్టును కలిగి ఉండేందుకు, ప్రయాణించేందుకు పూర్తిగా అర్హులని చైనాకు స్పష్టం చేసింది. ఆ ఘటన జరిగిన రోజే చైనాతోపాటు దిల్లీలోని ఆ దేశ అధికారుల వద్ద భారత్ నిరసన వ్యక్తంచేసింది. ఇరుదేశాలు పరస్పర సంబంధాలను సాధారణ స్థితికి పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్న ప్రస్తుత సమయంలో.. ఇటువంటి చర్యలు అనవసరమైన అడ్డంకులను కలిగిస్తాయని పేర్కొన్నాయి.

# ఈ నల్లులే.. వాళ్లకు డిటెక్టివ్‌లు

**ఆసక్తికరంగా పెనాంగ్ సైన్స్ వర్శిటీ బృందం అధ్యయనం**



నల్లుల బెడద తప్పించుకోవడానికి వేటాడి వెంటాడి చంపేస్తుంటారు చాలామంది. కానీ మలేసియా శాస్త్రవేత్తలు మాత్రం మచ్చిక చేసుకొని పరిశోధనలు చేస్తున్నారు. భవిష్యత్తులో ఇవే కీలక డిటెక్టివ్‌ల పాత్ర పోషించే అవకాశం ఉందంటున్నారు. వాటి సహాయంతో ఎన్నో క్రైమ్ కేసలు చేదించవచ్చనీ గట్టిగా నమ్ముతున్నారు. నేరం జరిగిన ప్రదేశంలో అప్పటికే నల్లులుంటే బాధితులు, లేదా అనుమానితులను గుర్తించేందుకు అవి సహాయపడతాయన్న విషయాన్ని ఇటీవలి పరిశోధనలో గుర్తించినట్టు ఉత్తర పెనాంగ్‌లోని సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ మలేషియా బృందం చెబుతోంది. యూఎస్‌ఎమ్ స్కూల్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ ప్రయోగశాలలో తమ బృందం దాదాపు అర్ధ దశాబ్దంపాటు నల్లులపై అధ్యయనం చేసినట్టు శాస్త్రవేత్త అబ్దుల్ హఫీజ్ అబ్ మజీద్ పేర్కొన్నారు. తాము చేపట్టిన పరిశోధనలో నల్లులు మానవులనుంచి రక్తాన్ని పీల్చిన దాదాపు 45 రోజుల వరకు వారి డీఎన్‌ఏ నల్లుల్లో ఉన్నట్టు గుర్తించామన్నారు. రక్తాన్ని పీల్చకపోయినా నిందితులు వాడిన దుప్పట్లు, మంచాలు, దిండులపైన అవి తిరిగినా వారి డీఎన్‌ఏ నల్లుల్లో ఉంటుందన్నారు. కొన్ని క్రైం కేసుల్లో బాధితులు, లేదా నిందితుల ఆచూకీ తెలియనప్పుడు వారుండే స్థలంలో నల్లులుంటే వాటినుంచి సేకరించిన డీఎన్‌ఏ ద్వారా నిందితులను గుర్తించవచ్చన్నారు. సాధారణంగా నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో ఘటనా స్థలంలోని రక్తపు మరకనుంచి సేకరించిన డీఎన్‌ఏ ద్వారా నిందితులు, బాధితులకు సంబంధించిన కొన్ని వివరాలను గుర్తిస్తారు. అదేవిధంగా నేర స్థలంలో ఉన్న నల్లుల్లో ఉన్న డీఎన్‌ఏ ద్వారా బాధితులు లేదా నిందితుల జెండర్, కంటి రంగు, జుట్టు, చర్మంరంగు వంటి విషయాలు బయటపడతాయన్నారు. దోమలు, ఈగల మాదిరిగా నల్లులు ఎగరలేవని.. మనుషుల నుంచి ఒక బిందువు పరిమాణంలో రక్తాన్ని పీల్చగానే వాటి కడుపు నిండిపోతుందని శాస్త్రవేత్త తెలిపారు. దీంతో అవి ఎక్కువ దూరం కదలలేకపోతాయని.. 20 అడుగుల దూరం మాత్రమే వెళ్తాయన్నారు. అందువల్లే నిందితులను గుర్తించడంలో అవి కీలకంగా మారుతాయని తెలిపారు. అవి దుప్పట్లు, దిండులలో దాక్కొని ఉంటాయి కాబట్టి నిందితులకు సాక్ష్యాలను నాశనం చేసే అవకాశం కూడా ఉండదని అధ్యయన వివరాలను వెల్లడిస్తున్నారు.

# నెతన్యాహు భారత పర్యటన రద్దు?

**ఢిల్లీ పేలుళ్ల ఘటన ప్రభావం**

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటనను రద్దుచేసుకన్నట్టు తాజా సమాచారం. ఈ ఏడాది చివరిలో భారత్‌లో పర్యటించాల్సి ఉండగా.. పర్యటనను ఆయన రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు పేలుడు జరిగిన సంగతి తెలిసిందే. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా ఆయన పర్యటన రద్దయినట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. చివరిసారిగా 2018లో నెతన్యాహు భారత్‌లో పర్యటించారు. ఈ ఏడాదిలో మరోసారి పర్యటించాలని నిర్ణయించుకున్నారు. కాగా.. అది పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. సెప్టెంబరు 9నే ఆయన పర్యటించాల్సిఉండగా షెడ్యూల్ సమస్యల కారణంగా దాన్ని రద్దు చేసుకున్నారు. తాజాగా ఢిల్లీ పేలుడు నేపథ్యంలో భద్రతా కారణాలరీత్యా ఆయన పర్యటన మరోసారి రద్దయినట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పర్యటన రద్దుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 2017లో భారత ప్రధాని మోదీ టెల్‌అవీవ్ పర్యటించారు. తర్వాత నెతన్యాహు భారత్‌కు వచ్చారు. మోదీ– నెతన్యాహుల మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్న విషయం తెలిసిందే.

## రెండో టెస్ట్‌లో..

# ఓటమి ముంగిట భారత్

**- 549 పరుగుల భారీ లక్ష్యం**
**- ప్రస్తుతం టీమిండియా స్కోరు 27/2**
**- సౌతాఫ్రికా చేతుల్లో వైట్‌వాష్ తప్పాలంటే చివరిరోజు అద్భుతం జరగాలి**

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఆట ఓటమి లాంఛనమే అన్నట్టు సాగుతోంది. 26/0 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజు మంగళవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ప్రొటీస్ జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 260 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 కలిపి టీమిండియాకు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

లక్ష్య ఛేదనకు దిగిన భారత్.. తడబడుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు నష్టపోయి 27 పరుగులు చేసింది. సాయి సుదర్శన్(2), నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన కుల్‌దీప్ యాదవ్(4) క్రీజులో ఉన్నారు. ఆదిలోనే ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) పెవిలియన్ బాట పట్టారు. ఇంకా ఒక్క రోజు ఆట మిగిలి ఉంది. భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఆ ఆధిక్యాన్ని.. మన బ్యాటర్ల తీరును చూస్తే ఈ సిరీస్ కూడా వైట్‌వాష్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ 1-1తో సమం చేయాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాలి. కానీ అది ఏదో అద్భుతం జరిగితే గానీ కష్టం. చివరి రోజు భారత బ్యాటర్లు గట్టిగా పోరాడి మూడు సెషన్లపాటు బ్యాటింగ్ చేయగలిగితే మ్యాచ్‌ను కనీసం డ్రాగానైనా ముగించొచ్చు. మరి సఫారీ బౌలర్లను మనోళ్లు ఏమాత్రం ఎదుర్కొంటారో చూడాలి.

రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (94,180 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ ముంగిట ఔటయ్యాడు. అతను ఔట్ కాగానే సౌతాఫ్రికా డిక్లేర్ చేసింది. టోని డి జోర్జి (49: 68 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) తృటిలో అర్ధ శతకం మిస్ చేసుకున్నాడు. రికెల్టన్ (35), వియాన్ ముల్డర్ (35లి), మార్క్రమ్ (29) రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశారు.

**తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 489 పరుగులు చేయగా.. భారత్ 201కే ఆలౌటైన సంగతి తెలిసిందే.**



కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్‌లో 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 93 పరుగులకే కుప్పకూలిన భారత్ 30 పరుగుల తేడాతో పరాజయం పాలయింది. ఈ నేపథ్యంలో రెండు టెస్టుల ఈ సిరీస్ ను 1-1తో సమం చేయాలంటే భారత్ తప్పకుండా ఈ మ్యాచ్‌లో గెలవాలి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలవడం చాలా కష్టం.

ఈ నేపథ్యంలో టీమిండియా ఆట తీరుపై ముఖ్యంగా బ్యాటర్లపై మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు సైతం మండిపడుతున్నారు. "రోడ్డు లాంటి పిచ్ మీద సఫారీలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటే.. మీరు మాత్రం ఇంత చెత్తగా ఆడతారా?" అంటూ ఘాటు విమర్శలు చేస్తున్నారు. "మరో వైట్‌వాష్ పరాభవానికి ముందుగానే సిద్ధమైపోయారు.. భేష్" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

**రికార్డు ముంగిట సౌతాఫ్రికా**

స్వదేశంలో గతేడాది న్యూజిలాండ్ చేతిలో 3-0తో టీమిండియా వైట్ వాష్‌కు గురయింది. సొంతగడ్డపై మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఇలా దారుణ ఓటమి చవిచూడటం టీమిండియా చరిత్రలోనే తొలిసారి. తాజాగా మరోసారి అదే చేదు అనుభవం ఎదురవనుంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా గెలిస్తే ప్రపంచంలో ఏ జట్టు సాధించని ఓ రికార్డును తన ఖాతాలో వేసుకుంటుంది. గువాహటి టెస్టులో గెలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో భారత్‌ను స్వదేశంలో రెండుసార్లు వైట్‌వాష్ చేసిన పర్యాటక జట్టుగా సౌతాఫ్రికా రికార్డు సృష్టిస్తుంది. భారత్ ఇప్పటివరకు స్వదేశంలో రెండుసార్లు మాత్రమే వైట్‌వాష్‌కు గురైంది. 2000 సంవత్సరంలో హన్సీ క్రానే నేతృత్వంలోని సౌతాఫ్రికా జట్టు 2-0తో టీమ్ ఇండియాను ఓడించింది. గతేడాది టామ్ లేథమ్ కెప్టెన్సీలో న్యూజిలాండ్ 3-0తో టీమ్ ఇండియాను వైట్ వాష్ చేసింది. బీసీసీఐ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1980లో ముంబయి వేదికగా ఇంగ్లాండ్‌తో భారత్ ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో ఇంగ్లిష్ జట్టు 10 వికెట్ల తేడాతో గెలిచింది. కానీ, సాంకేతికంగా ఒకే మ్యాచ్ ఆడటంతో దీన్ని సిరీస్‌గా పరిగణించరు. గువాహటి టెస్టులో భారత్ ఓడితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఓ చెత్త రికార్డు మూటగట్టుకుంటాడు. స్వదేశంలో విదేశీ జట్టు చేతిలో రెండు వైట్ వాష్‌లు ఎదుర్కొన్న తొలి హెడ్ కోచ్‌గా నిలుస్తాడు. 2024లో కివీస్ చేతిలో టీమిండియా వైట్ వాష్‌కు గురైనప్పుడు కూడా గంభీర్ కోచ్‌గా ఉన్న సంగతి తెలిసిందే.

## విమర్శల్లో ద్వంద్వ ప్రమాణాలు..

రెండు రోజుల్లోనే టెస్ట్ మ్యాచ్ ముగిసిన ఆస్ట్రేలియాలోని పెర్త్ పిచ్‌ను వదిలేసి.. కోల్‌కతా పిచ్‌పై విమర్శలు గుప్పిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మండిపడ్డాడు. సౌతాఫ్రికా-టీమిండియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో భారత్ పరాభవాన్ని చవి చూసింది. ఈ క్రమంలో ఆ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి.. ఇప్పటికీ వస్తూనే ఉన్నాయి. ఆ పిచ్‌ను విమర్శిస్తున్న వారిపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తాజాగా తీవ్రంగా మండిపడ్డాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇటీవల



పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ తలపడ్డాయి. ఆ టెస్ట్ మ్యాచ్ పూర్తిగా రెండు రోజులు కూడా జరగలేదు. మొత్తం 32 వికెట్లు తీశారు. ఇందులో తొలి రోజే 19 వికెట్లు పడ్డాయి. మరి ఆ పిచ్ మీద విమర్శకులు కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదు? గతేడాది టీమిండియా-ఆసీస్ మధ్య పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లోనూ ఒకే రోజు 17 వికెట్లు తీశారు. అప్పుడు పిచ్ మీద సాధారణం కంటే చాలా ఎక్కువగా గడ్డిని అలాగే ఉంచారు. అప్పుడు కూడా పిచ్ మీద ఎవ్వరూ ఒక్క విమర్శ కూడా చేయలేదు. సిడ్నీలో గతంలో ఒకే రోజు 15 వికెట్లు పడ్డాయి. అక్కడ బౌన్స్ ఉంది కాబట్టి వికెట్లు పడ్డాయంటారు. అదే భారత్‌లో టర్న్ వికెట్‌పై వికెట్లు నేలకూలితే మాత్రం ఒప్పుకోరు. ఒకవేళ మేం బౌన్స్ ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేస్తే.. ఫాస్ట్ బౌలింగ్ ఆడటం రాదంటూ ఎగతాళి చేస్తారు. అదే భారత్‌లో స్పిన్ పిచ్‌లపై వికెట్లు పడితే వారికి స్పిన్ బౌలింగ్ ఆడటం రాదని మాత్రం అనరు. ఇవేం ద్వంద్వ ప్రమాణాలు.. అని సన్నీ ఫైరయ్యాడు.

**వేలెత్తి చూపడం మానాలి**

విదేశాల్లో వారి అంపైర్లు పొరపాటు నిర్ణయాలు తీసుకుంటే.. అది మానవ తప్పిదం అంటారు. అదే ఇక్కడ అంపైర్లు ఏదైనా పొరపాటు చేస్తే మాత్రం.. చీటింగ్ చేస్తున్నారంటూ తెగ గోల చేస్తారు. విమర్శకులు భారత క్రికెట్ వైపు వేలెత్తి చూపడం మానేయాలి. ఎందుకంటే మనం ఒకరి వైపు వేలు చూపిస్తే.. మిగతా నాలుగు మనవైపే చూపిస్తాయన్న చిన్న లాజిక్‌ను ఎవ్వరూ మర్చిపోవద్దని గవాస్కర్ హితవు పలికాడు.

### జడేజా అరుదైన ఘనత




*గువాహటి వేదికగా టీమిండియా-సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టులో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించాడు. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీశాడు. ఈ క్రమంలో జడేజా ఒక రికార్డు సృష్టించాడు. టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికాపై 50 వికెట్లు సాధించిన ఐదో భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో జడేజా కంటే ముందు అనిల్ కుంబ్లే, జవగల్ శ్రీనాథ్, హర్భజన్ సింగ్, రవిచంద్రన్ అశ్విన్ ఉన్నారు. ప్రస్తుతం గువాహటిలో జరుగుతున్న టెస్ట్.. జడేజాకు సౌతాఫ్రికాతో 11వ మ్యాచ్. అతడు ఇప్పటి వరకు 19 ఇన్నింగ్స్‌ల్లో 50 వికెట్లు తీసుకున్నాడు. అయితే దక్షిణాఫ్రికాపై ఎక్కువ వికెట్లు తీసుకున్న భారత బౌలర్‌గా రికార్డు మాత్రం అనిల్ కుంబ్లే పేరు మీద ఉంది. అతడు 21 టెస్టు మ్యాచుల్లో 84 వికెట్లు తన సొంతం చేసుకున్నాడు.*

**ఒకే గ్రూప్‌లో భారత్, పాకిస్థాన్..**

## టీ 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

టీ 20 వరల్డ్ కప్ -2026 షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టోర్నమెంట్ జరగనుంది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగనుంది.

గత ఎడిషన్ మాదిరిగానే ఈ సారి కూడా 20 జట్లు పాల్గొననున్నాయి. ఇటలీ మొదటిసారి టోర్నీకి అర్హత సాధించింది. 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి రెండేసి జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8లోని నాలుగు జట్లను రెండు గ్రూపులుగా విభజిస్తారు. రెండు గ్రూపుల్లోని టాప్-2 జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ




మ్యాచ్‌లు భారత్‌లోని అయిదు వేదికల్లో (అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి), శ్రీలంకలోని మూడు వేదికల్లో (క్యాండీలోని పల్లెకెలె స్టేడియం, కొలంబోలోని రెండు స్టేడియాల్లో) జరగనున్నాయి.

మార్చి 4,5 తేదీల్లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. 8న అహ్మదాబాద్‌లో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఒక వేళ పాకిస్థాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే వేదిక మారుతుంది. షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ, భారత టీ20 జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్, టీమ్ ఇండియా మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. భారత్‌కు 2024 ప్రపంచ కప్ సాధించిన పెట్టిన రోహిత్ శర్మను టీ20 వరల్డ్ కప్ -2026కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు.

**భారత్ మ్యాచ్‌ల షెడ్యూల్**

ఫిబ్రవరి 7 - యూఎస్ఏతో.. ముంబయి
ఫిబ్రవరి 12 - నమీబియాతో.. ఢిల్లీ
ఫిబ్రవరి 15 - పాకిస్థాన్‌తో.. ప్రేమదాస స్టేడియం, కొలంబో
ఫిబ్రవరి 18 - నెదర్లాండ్స్‌తో.. అహ్మదాబాద్

# అందుకే.. అలా ఒప్పందం చేసుకుంటున్నా

ప్రీ ప్రొడక్షన్ దశలోనే కొన్ని చిత్ర బృందాలు విడుదల తేదీలు ప్రకటిస్తున్నాయి. కానీ, ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్లకు అనుకున్నంత దానికన్నా అధిక సమయం వెచ్చించాల్సి రావడంతో రిలీజ్‌ను వాయిదా వేస్తున్నాయి. అందుకే ఓ దర్శకుడిగా తానే విడుదల తేదీని ప్రకటించేలా నిర్మాతలతో ఒప్పందం చేసుకుంటున్నానని ప్రశాంత్ వర్మ తెలిపారు. కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలో నిర్వహించిన 'ఇమాజినింగ్ టుమారో: ఇండియాస్ వీఎఫ్ఎక్స్ రివల్యూషన్' సెషన్‌లో మాట్లాడారు. "నేనెప్పుడు ఏ సినిమాని అంగీకరించినా.. విడుదల తేదీని నేనే నిర్ణయిస్తానని సదరు నిర్మాతతో అగ్రిమెంట్ చేసుకుంటుంటా. పదార్థాలు ఉంటే సరిపోదు. రుచికరమైన వంట చేయాలంటే కొంత సమయం కేటాయించాలి. అలాగే సినిమా షూటింగ్ పూర్తైతే సరిపోదు.. పోస్ట్ ప్రొడక్షన్‌కూ కొంత సమయం పడుతుంది. వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధాన్యముండే సినిమాలకు నిర్మాతలు



టైమ్ ఇవ్వగలిగితే ఫలితం బాగుంటుంది" అని అభిప్రాయపడ్డారు.

# భర్తపై సెలీనా గృహహింస కేసు



ప్రముఖ బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ తన భర్త పీటర్ హాగ్‌పై గృహహింస కేసు పెట్టారు. గృహహింస, క్రూరత్వం, మోసపూరిత చర్యలకు పాల్పడినందుకు గాను ఆమె ఈ కేసు పెట్టినట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మంగళవారం ముంబయిలోని ఓ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందుకు సెలీనా దాఖలు చేసిన ఈ పిటిషన్ వచ్చింది. దీన్ని పరిశీలించిన అనంతరం పీటర్ హాగ్‌కు నోటీసులు జారీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రియాలో పీటర్ కస్టడీలో ఉన్న తన పిల్లలను కలిసేందుకు కూడా అతడు అవకాశం ఇవ్వడం లేదని సెలీనా పిటీషన్‌లో పేర్కొన్నారు. వారితో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం అయినా కల్పించాలని కోరారు. పీటర్‌నుంచి నెలకు రూ.10 లక్షల భరణంతోపాటు రూ.50 కోట్లు పరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. దీనిపై డిసెంబరు 12న తదుపరి విచారణ జరగనుంది. సెలీనా జైట్లీ, పీటర్ హాగ్‌లు 2011లో ఆస్ట్రియాలో వివాహం చేసుకున్నారు. 2012లో జైట్లీ ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చారు. కొన్నేళ్ల తర్వాత ఈ జంటకు మరోసారి కవలలు పుట్టారు. అయితే, అనారోగ్య కారణాలతో వారిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సెలీనా జైట్లీ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 2004లో విడుదలైన 'సూర్యం' సినిమాలో నటుడు మంచు విష్ణుతో కలిసి ఆమె నటించింది.

# ఓటీటీలో బాహుబలి ఎపిక్ అప్పుడే..



ప్రభాస్ హీరోగా అనుష్క, తమన్నా హీరోయిన్లుగా దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి.. ఎపిక్ హిస్టారికల్ హిట్‌గా ఇండియన్ సినిమా దగ్గర నిలిచింది. ఇలాంటి సెన్సేషనల్ రన్‌ని అందుకున్న ఈ సినిమా రెండు భాగాలూ కలిపి ప్రతిష్టాత్మకంగా మేకర్స్ బాహుబలి ది ఎపిక్‌గా రీరిలీజ్‌కి తీసుకొచ్చారు. ఇక ఈ సినిమా ఇండియన్ సినిమా రీరిలీజ్ చిత్రాల్లో కూడా ఆల్ టైం హైయెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమైనట్టు బజ్ వినిపిస్తుంది. అయితే అసలు ఈ సినిమా ఎప్పుడు ఎందులో చూడొచ్చు అనే ప్రశ్నలకి సమాధానమిదే. ఈ సినిమాని ఒరిజినల్‌గా రెండు భాగాలు జియో హాట్ స్టార్ సొంతం చేసుకున్నారు. సో ఈ సింగిల్ పార్ట్ సినిమా హక్కులు కూడా వారి దగ్గరే ఉన్నాయట. ఇక్కడ ఇంట్రెస్టింగ్ అంశం ఏంటంటే హాట్‌స్టార్ వద్ద కేవలం తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళ భాషలు హక్కులుంటే.. బాహుబలి ది ఎపిక్ హిందీ మాత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అయ్యే అవకాశం ఉన్నట్టు వినిపిస్తుంది. ఇక ఈ సినిమా ఎప్పటి నుంచి స్ట్రీమింగ్‌కి వచ్చే ఛాన్స్ ఉంది అనే విషయానికి వస్తే.. రానున్న డిసెంబర్ మొదటి వారంనుంచి ఈ సినిమా ట్రీట్ ఇచ్చేందుకు వస్తుందని వినిపిస్తుంది. సో దీనిపై అఫీషియల్ క్లారిటీ అతి త్వరలోనే రానుంది.

# నిర్మాతకు మిగిలేది 17 పైసలే!



పాప్ కార్న్, సమోస, కూల్ డ్రింక్స్, థియేటర్ యాడ్స్ నిర్మాతకి సంబంధం ఉండదని ఎస్కేఎన్ తెలిపారు. కష్టపడి దర్శకుడు, హీరోని ఒప్పించి.. అప్పులు చేసి మరీ సినిమాలు నిర్మించే వారికి టికెట్ల విక్రయాల నుంచి ఎంతశాతం వస్తుందో తెలియజేసే ఫొటో పంచుకున్నారు. మల్టీప్లెక్స్‌లో ఒక ఫ్యామిలీ దాదాపు రూ.2200 ఖర్చుపెట్టి సినిమా చూస్తే అందులో 17 శాతం మాత్రమే ప్రొడ్యూసర్‌కు దక్కుతుందన్నారు. మూవీ టికెట్ ధరలపై కొంతకాలంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దానికి స్పందనగానే ముఖ్యంగా మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలకు సంబంధించి ఈ విశ్లేషణాత్మక పోస్టు పెట్టినట్టు సమాచారం. నిర్మాత ట్వీట్ ప్రకారం.. నలుగురు సభ్యులున్న కుటుంబం మల్టీప్లెక్స్‌లో సినిమా చూడాలంటే, రూ.2178 ఖర్చవుతుందట. అత్యధిక భాగం మల్టీప్లెక్స్‌కే వెళ్తున్నట్టు ఎస్కేఎన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో మెయింటెన్స్, అక్కడ ప్రేక్షకుడు కొనుగోలు చేసే ఆహార పదార్థాలు, ఇతర సర్వీస్ ఛార్జీలు కలిపి రూ.1,545 మల్టీప్లెక్స్‌కు వెళ్తుండగా, నిర్మాతకు రూ.372 (నెట్), ప్రభుత్వ పన్ను రూ.182 (జీఎస్టీ), బుక్ మై షోకు కన్వీనియన్స్ ఫీజు రూపంలో రూ.78 వెళ్తున్నట్టు తెలిపారు..

"సినిమా కోసం పెట్టుబడి పెట్టి, అందుకు సంబంధించిన పూర్తి రిస్క్ భరిస్తున్న నిర్మాతకు ఈ మొత్తంలో వచ్చేది సుమారు 17.08శాతం మాత్రమే. బుక్ మై షో పొందే 3.61శాతం కన్వీనియన్స్ ఫీజులో నిర్మాతకు ఎలాంటి వాటా ఉండదు. నిర్మాత తెగ లాభపడిపోతున్నాడని వాదిస్తున్న వారి కోసమే ఈ ప్రజెంటేషన్‌తో ముందుకు రావాల్సి వచ్చింది. మల్టీప్లెక్స్, ఓటీటీలు అత్యధిక ఆదాయం వచ్చేలా ఈ వ్యవస్థ ఉంది. అందుకే సాధారణ ప్రేక్షకుడికి సినిమా మోయలేని భారంగా మారింది. చివరిగా నేను చెప్పేది ఏంటంటే, రూపాయిలో కేవలం 17 పైసలు మాత్రమే నిర్మాతకు వస్తోంది. మిగిలినదంతా మల్టీప్లెక్స్‌లు, బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు వెళ్తున్నాయి" అని ఎస్కేఎన్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.



# శరవేగంగా వారణాసి

మహేష్ బాబు, ప్రియాంక చోప్రా లీడ్ రోల్స్‌లో దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న గ్లోబల్ సెన్సేషన్ ప్రాజెక్టే –వారణాసి. కాన్సెప్ట్ ట్రైలర్‌తోనే ప్రపంచం తనవైపు తిరిగి చూసేలా అనౌన్స్ చేసిన సినిమా.. ఇప్పుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ ప్రాజెక్టుపై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. ప్రస్తుతం జక్కన్న కీలక సన్నివేశాలు గత కొన్ని రోజుల నుంచీ తెరకెక్కిస్తున్నారట. సమాచారం ప్రకారం మహేష్ బాబుకి చెందిన చిన్ననాటి సన్నివేశాలు ఇందులో తెరకెక్కిస్తున్నట్టు ఇప్పుడు టాక్. సో మొత్తానికి వారణాసి చిత్రాన్ని జక్కన్న మంచి ప్యాకెడ్‌గా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చేలా తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. 2027 వేసవి కానుకగా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు.

# రేర్ ఫీట్ చేస్తున్న అఖండ -2



పాన్ ఇండియా అని చెప్తున్నా సాధారణంగా ఆ స్థాయి సినిమాలన్నీ –ప్రధాన భాషలైన తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంలో విడుదలవుతుంటాయి. నందమూరి బాలకృష్ణ, సంయుక్త మీనన్ హీరో హీరోయిన్లుగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన "అఖండ 2 తాండవం" ఊహించని భాషలోనూ విడుదలయ్యేందుకు సిద్ధమైంది. భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్‌కి వస్తోంది. వాస్తవానికి ఓటీటీకి వచ్చాక ఫస్ట్‌పార్ట్ అఖండకి పాన్ ఇండియా లెవెల్లో రెస్పాన్స్ రావడం తెలిసిందే. అందుకే పార్ట్ 2ని థియేట్రికల్‌గా ప్రతి ఒక్కరికీ దగ్గరకు చేసే విధంగా అవాధీ భాషలోనూ తెస్తున్నారట. ఇప్పటివరకూ ఏ తెలుగు సినిమా చేయని రేర్ ఫీట్ అనుకోవాలి. అవాధీ భాషలో కూడా డబ్‌చేసి రిలీజ్ చేస్తున్న మొదటి సినిమాగానూ చెప్పుకోవాలి. ఈ భాషని ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, ఇంకా ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మాట్లాడేవారు ఉన్నారట. వారికీ అర్థమయ్యేలా 'అఖండ 2' రానున్నట్టు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

# ఓటీటీకి మాస్‌జాతర

రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన 'మాస్ జాతర' నవంబర్ 1న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యాన్స్‌ను, అభిమానులను అలరించింది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని లాక్ చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా నవంబర్ 28నుంచి స్ట్రీమింగ్ కానున్నట్టు అధికారిక ప్రకటన వచ్చింది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ విడుదలపై సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ.. నేడు అధికారికంగా నెట్‌ఫ్లిక్స్ పోస్టర్ విడుదల చేసింది.

కథేంటంటే..: లక్ష్మణ్ భేరి (రవితేజ) సిన్సియర్ రైల్వే పోలీస్. కళ్లెదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధి లోనిది కాకున్నా దాన్ని తన అధీనంలోకి తెచ్చుకొని మరీ న్యాయం చేసే మెంటాలిటీ. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వేస్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండలమధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురువెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు? ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకున్న ప్రాధాన్యం ఏంటి? అన్నదే మిగిలిన కథ.



# శింబు సినిమాలో విలన్ సేతుపతి

కోలీవుడ్ నటుడు శింబు, డైరెక్టర్ వెట్రిమారన్ కాంబినేషన్లో రూపొందుతున్న సినిమా 'అరసన్'.తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో విడుదల కానుంది. ఈ సినిమాలో విలన్‌గా విజయ్ సేతుపతి నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ విషయాన్ని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టులోకి విజయ్ సేతుపతికి (Vijay Sethupathi) స్వాగతం పలుకుతూ పోస్ట్ పెట్టారు. ఇక ఈ చిత్రంలో హీరోయిన్గా సమంతను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఆమెతో చిత్రబృందం చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే కీర్తి సురేశ్, శ్రీలీల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం 'వడచెన్నై'లో యూనివర్స్లో భాగంగానే రానున్నట్లు గతంలో వెట్రిమారన్ తెలిపారు.

